APTEL/2014/14090

# శ్రీ మణికంఠ

ఎడిటర్: పచ్చార్ల ఆంజినేయులు నాయుడు

ఆధ్యాత్మిక, సామాజిక త్రైమాసిక పత్రిక

Valume : 1 | Issue : 4 | June - August 2015 | Pages: 10 | Rs.6/-

సంపుటి : 1 | సంచిక : 4 | జూన్ - ఆగష్టు 2015 | పేజీలు :10 | వెల : 6/-

## భక్తుల కొంగు బంగారం

### యం.కొత్తపల్లి (ఓడిసి) బండపై మణికంఠుడు



అనంతపురం జిల్లా ఓడిచెరువు మండల సమీపంలోని యం.కొత్తపల్లి బండపైన వెలసిన శ్రీశ్రీశ్రీ ధర్మాశాస్తా మణికంఠుడు భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారం అయ్యప్పస్వామి నమ్మినవారికి మేలు చేస్తాడని భక్తుల విశ్వాసం. గత మూడేళ్ళ కిందట ఇక్కడ వెలసిన ఈ స్వామిని భక్తులు శ్రీధర్మాశాస్తాని, మణికంఠుడని, శబరిగిరిశుడని, హరిహరసుతుడని, బుధవార ప్రియుడని, వివిధ రకాలపేర్లతో కొలుస్తుంటారు. ఈ స్వామికి ప్రతి బుధవారం భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కోర్కెలు కోరుకుంటారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరించి తులసిమాల, పూలమాలలు, 18 నిమ్మకాయల హారం, అయ్యప్పస్వామికి అలంకరించి ప్రత్యేక పూజలు చేసి స్వామిని కొలుస్తారు. ప్రతి ఏడాది కార్తీక మాసం ప్రారంభం నుండి శ్రీమణికంఠ అయ్యప్పస్వామి దర్శనానికి అయ్యప్పమాలధారులు ఆలయంలో నిత్యపూజలు నిర్వహించి శరణఘోషలు పలుకుతూ పూజిస్తారు.

మిగతా 2వ పేజీలో...

## మనదేశ చిహ్నం జాతీయ జెండా



ఒక జాతి లేదా దేశం ఉనికి తెలిపే చిహ్నం ఆ దేశ జాతీయ పతాకం (జెండా). ప్రతి దేశానికి దాని ప్రత్యేకతను చాటుతూ జాతీయ చిహ్నం జెండా ఉంటుంది. ఆయా జాతుల ఐకమత్యానికి, సమైక్యతకూ జెండాయే చిహ్నం. దేశ ఔన్నత్యం, గౌరవం, సార్వభౌమత్వం, చరిత్ర, స్థితిగతులు సంస్కృతి, భౌగోళిక స్థితిగతుల్ని చాటిచెప్పేది కూడా జెండానే. దాదాపు ఐదు వేల సంవత్సరాల పూర్వం నుంచే గ్రీక్, ఇరాక్ దేశాలలో జెండాలు వినియోగించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. జెండా పుట్టుక పాశ్చాత్యదేశాల నుంచే ప్రారంభమైందని చెబుతున్నప్పటికీ మన దేశచరిత్ర మన సంస్కృతి, మన రాచరిక వ్యవస్థ ఆధారాలను బట్టి రామాయణ, పురాణ భారత ఇతిహాసాల కాలం నుంచే పతకాలు వాడుకలలో ఉన్నాయి. ఆధునికంగా జెండా ఆవిర్భావం, వినియోగం నెదర్లాండ్ దేశంలో ప్రారంభమైందని చెబుతుంటారు. కొన్ని తెగలు జాతుల వారు ప్రత్యేక గుర్తింపు కోసం జెండాలు ఏర్పాటు చేసుకున్నట్లు ఆధారాలున్నాయి. మతపరంగా జెండాల వాడకం ఎక్కువగా కన్పిస్తూంటుంది.

మిగతా 3వ పేజీలో...

## ఆలయాలను ఫోటో తీస్తున్నారా ?



హిందూ, జైన, బౌద్ధ దేవాలయాల సందర్శనకు వెళ్లినప్పుడు అక్కడ మీరు పోటోలు దిగడానికి ఆసక్తి చూపుతారు. వాటిని ఎవరికైనా చూపించడానికి 'ఫలానా దేవాలయం ముందు ఫోటో దిగాం' అని చెప్పుతుంటారు. కానీ అంతకన్నా దేవాలయ నిర్మాణాలపై దృష్టి పెట్టి తీసిన ఫోటోలతో ఎదుటివారి ముందు ఒక చారిత్రక ఘట్టాన్ని ఆవిష్కరించవచ్చు.

మిగతా 2వ పేజీలో...

## శబరిమలలో

### మణికంఠ మాస పూజలు



జూన్ నెలలో మిధున మాస పూజలకుగాను 15-06-2015 సాయంత్రం మొదలు 20-06-2015 రాత్రి వరకు ఆలయం తెరువబడును. జూలై నెలలో కర్కాటక మాస పూజలకు గాను 16-07-2015 సాయంత్రం మొదలు 21-07-2015 రాత్రి వరకు శబరిమలలో ఆలయం తెరచి పూజలు నిర్వహించెదరు. ఆగస్టు నెలలో చింగం (సింగం) మాస పూజలకుగాను 16-08-2015 సాయంత్రం మొదలు 21-08-2015 వరకునూ శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధానం తెరిచి యుండును. మాసపూజలలో శబరిమల అయ్యప్పస్వామి సన్నిధానం తెరిచి యుండును. మాసపూజలలో సన్నిధి తెరిచియుండు అన్ని దినములలో అయ్యప్పస్వామికి పగలు 12 గంటల వరకే నెయ్యాభిషేకం, సాయంత్రం పుష్పాభిషేకం, పడిపూజలు నిర్వహించబడును.

## అవతార్ మెహెర్‌బాబా



అవతార్ మెహెర్‌బాబా జులై 10,1925న ప్రారంభిచబడిన మౌనము, జనవరి 31,1969న శరీరము చాలించువరకు (44) సంవత్సరములు నిర్విఘ్నముగా పాటించెను. ఈ మౌన వార్షికోత్సవము ప్రతి సంవత్సరము జూలై 10వ తేదీన ప్రపంచములోని మెహెర్‌బాబా ప్రేమికులు (24) గంటలు మౌనము పాటించి అవతారుని స్మరణలో ఉందురు.

మిగతా 2వ పేజీలో...

## గోండుల దేవుడు 'దశకంఠుడు'



ఆ ఊళ్లో అందరికీ వారి దేవుడంటే అమితమైన భక్తి, ఊళ్లో ఎవరికి పెళ్లి కుదిరినా తొలి ఆహ్వానపత్రిక అందుకునేది ఆ దేవుడే. వధూవరుల తల్లిదండ్రులు ఆహ్వానపత్రికను దేవుడి పాదాల ముందు పెట్టి తమ బిడ్డల వైవాహిక జీవితం ఆనందంగా సాగిపోయేటట్లు ఆశీర్వదించమని వేడుకుంటారు. ఇదంతా చూస్తే ఆ దేవుడు రాముడేమో... అనిపిస్తుంది. కానీ రాముడు కాదు అయితే కథానాయకుడిగా రాముడి పాత్రను హీరోచితంగా చూపించడానికి దోహదపడిన ప్రతి నాయకుడు రావణుడే (దశకంఠుడు). ఇక్కడ దేవుడు గోండుల ఆరాధ్యదైవం రావణుడు.

మిగతా 3వ పేజీలో...



## నాటి పెద్దకొండ... నేటి పెనుకొండ

వివరాలు 5వ పేజీలో...

ఆగష్టులో శ్రీకృష్ణదేవరాయల 505 శతాబ్ధి ఉత్సవాల సందర్భంగా...

## గురుపౌర్ణమి పర్వదినం



**జులై 31 గురుపౌర్ణమి సందర్భంగా**

6వ పేజీలో....

## గోదావరి నది పుష్కరం



స్వస్తిశ్రీ మన్మధనామ సంవత్సరం అధిక ఆషాఢ బహుళ త్రయోదశి 14-7-2015 మంగళవారం ఉదయం 6-25 గం॥లకు మృగశిరా నక్షత్రంలో గురువు సింహరాశిలోకి ప్రవేశిస్తాడు. కాబట్టి పవిత్ర గోదావరి నది పుష్కరాలు ప్రారంభం అవుతాయి. జూలై 14న ప్రారంభమై 12 రోజుల పాటు (జులై 23 వరకు) గోదావరి నదిలో స్నానం, దానధర్మాలు, పితృకార్యాలు చేస్తే విశేష ఫలితం లభిస్తుంది.

## శుభకరం ... శ్రావణం

శ్రావణం (ఆగస్టు 15 నుంచి) వస్తోందంటే... అటు ప్రకృతికీ ఇటు మానవాళికి ఎంతో సంతోషం. వానచినుకులతో పుడమి పులకి స్తుంటే... పండుగ శోభతో ప్రతి ఇల్లూ కళకళలాడుతుంటుంది. ముఖ్యంగా స్త్రీలంతా నోములూ వ్రతాలతో అందాన్నీ, ఆధ్యాత్మిక శోభనూ సంతరించుకుంటారు.

ఆషాడం నవవధూవరులను విడదీస్తే... శ్రావణం వాళ్లను కలుపుతుంది. పండుగలు లేకుండా ఆషాడం నిసాసరంగా ఉంటే...ఎన్నో పండుగలతో కొత్త శోభను తీసుకొస్తుంది శ్రావణం. అందుకే శ్రావణం చాలా విశిష్టమైనది. ఇంటికి దీపం ఇల్లాలు అని స్త్రీకి ఎంతో ప్రాముఖ్యతనిచ్చారు. మన పూర్వీకులు. అలాంటి స్త్రీలంతా ఇష్టపడే మాసం శ్రావణం. ఈ నెలలో వచ్చే పండుగలూ చేసే పూజలూ నోములూ వ్రతాలూ ఎంతో శ్రేష్టమైనవి.

మిగతా 4వ పేజీలో...

## దైవారాధనల దివ్యమాసం



**జూన్ 19న రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ప్రత్యేక వ్యాసం**

8వ పేజీలో....

# భక్తుల కొంగు బంగారం

## యం.కొత్తపల్లి (ఒడిసి) బండపై మణికంఠుడు

మొదటి పేజీ తరువాయి...

ప్రతి ఏడాది డిసెంబరు 25వ తేది శ్రీధర్మశాస్తా అయ్యప్పస్వామి మండల రథోత్సవ ఊరేగింపు ఉత్సవం ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు (శ్రీమణికంఠ త్రైమాసికపత్రిక సంపాదకులు) ఆధ్వర్యంలో ఆనవాయితీగా నిర్వహిస్తుంటారు. అయ్యప్పస్వామి పంచలోహ ఉత్సవ విగ్రహాన్ని ఆలయానికి మండల కేంద్రానికి చెందిన ముద్దల శ్రీనివాసులు అనే భక్తుడు అందించినాడు. అయ్యప్పస్వామి విగ్రహాన్ని మండల రథోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా పూలతో అలంకరించిన వాహనంలో అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహాన్ని వివిధ పుష్పాలు, తులసిమాలలు, నిమ్మకాలయ హారాలతో అలంకరించి యం.కొత్తపల్లి, వడ్డివారిపల్లి, మండల కేంద్రంలో పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తారు.

అయ్యప్పస్వామి ఊరేగింపు ఉత్సవంలో మండల పరిధిలోని పరిసర గ్రామాల నుంచి భజన కళాకారులతో పాటు, కోలాట, చెక్కభజన కళాకారులు భక్తిగీతాలు ఆలపించుకుంటు అయ్యప్పస్వామి శరణఘోషలతో పూజలు నిర్వహిస్తారు. గ్రామీణ ప్రజలు, మండల కేంద్రంలో భక్తులు ఉత్సవ విగ్రహాన్ని దర్శించుకుని కాయ, కర్పూరాలు సమర్పించి పూజలు నిర్వహించి అయ్యప్పస్వామిని కోరికలతో వేడుకుంటారు.

ఆలయ నిర్మాణానికి భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందిస్తుంటారు. ఆలయంకు నీటి సౌకర్యం, షెడ్డునిర్మాణానికి దాతలు ముందుకు రావడం జరిగింది. అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో సకలదేవతా విగ్రహాలు ఏర్పాటు చేసి మందిరాలు నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు ఆలయ నిర్మాణ సంకల్ప కులు పచ్చార్ల తెలిపారు.

మార్చి 17, ఏప్రిల్ 14, జన్మదిన, విశ్వపూజలతో పాటు వార్షిక పూజలు నిర్వహిస్తారు.

# గోండుల దేవుడు 'దశకంఠుడు'

మొదటి పేజీ తరువాయి...




*శ్రీమణికంఠ సహసంపాదకులు, కోదూరు శ్రీకాంత్*

రావణ్ గ్రామస్థులకు రావణుడు (దశకంఠుడు) హీరో. స్కూల్ పిల్లలు ఆలయం ప్రక్క నుండి వెళ్లేటప్పుడు 'జై రావణ్' అంటూ హుషారుగా సాగిపోతుంటారు. ఈ గ్రామస్థులు దేశంలో అందరిలాగానే అన్ని పండుగలనూ చేసుకొంటారు. కాని దసరా పండుగను చేయరు. దసరాని రాముని విజయవేడుక అని భావించరు. రామరావణ యుద్ధాన్ని ఆర్యులు భారతదేశం మీదకు దండెత్తి గోండుల రాజ్యాన్ని ఆక్రమించుకొనే క్రమములో జరిగిన ఘర్షణగానే భావిస్తారు. స్థానికులను ఆర్యుల దాడి నుండి కాపాడడానికి ప్రాణాలొడ్డి పోరాడిన వీరుడిగా రావణుడిని గౌరవిస్తారు.

మరో విశేషం ఏమంటే... రావణ్ గ్రామములోని రావణుడి ఆలయంలో విగ్రహం పడుకుని ఉన్న భంగిమలో ఉంటుంది. ఆ విగ్రహాన్ని నిలబెట్టే ప్రయత్నం చేస్తే వైపరీత్యాలు సంభవిస్తాయని వారి నమ్మకం. భారత దేశములో రావణుడికి ఆలయం ఉండడమే విశేషం అనుకుంటే ఇది ఒకటేకాదు, రెండు కాదు ఇప్పటికి మూడు ఆలయాలు వెలుగులోకి వచ్చాయి. ఒకటి మధ్యప్రదేశ్‌లోని విదిశ జిల్లా రావణ్ గ్రామంలోని ఆలయం, రెండోది రాజస్థాన్ రాష్ట్రంలోని జోధ్‌పూర్‌కు సమీపంలో ఉంది. జోధ్‌పూర్ రాజ్యానికి ప్రాచీన కాలంలో మాండోర్ నగరం రాజధాని, అది రావణుడి భార్య మాండోదరి పుట్టినిల్లని స్థానికుల అభిప్రాయం. అక్కడ ముద్గల్ గోత్రీకుల కుటుంబాలు ఇప్పటికి వందకుపైగా ఉన్నాయి. వారంతా రామరావణ యుద్ధతం తరువాత శ్రీలంక నుంచి జోధ్‌పూర్‌కు వచ్చి స్థిరపడిన వారి వారసులమని చెబు తారు. వారితో పాటు ఇతర గోత్రికులు కూడా కొంత మంది ఉన్నట్లు సమాచారం. వారు కూడా రావణుడిని గొప్ప వీరుడిగానే గౌరవిస్తారు. మూడవది కాన్పూర్లఠ ఉంది. ఇందులో ఓ వైవిధ్యం ఉంది. ఈ ఆలయాన్ని దసరా పండుగ రోజుల్లో మాత్రమే తెరుస్తారు. ఆరోజు రావణుడికి విశేష పూజలు చేస్తారు.

రాముడి పేరుతో ఊళ్లుంటాయి. రాముడికి ఆలయం ఉంటుంది. మనదేశంలో రాముడి గుడిలేని ఊరు లేదనేటంత అతిశయోక్తిలో చెప్పుకుంటారుకూడా. ఇది సహజం. సర్వసాధారణం. అయితే రావణుడి ఆలయం ఉండడంలో కొంత విభిన్నత్వం, వైవిధ్యం దాగి ఉందనే చెప్పాలి. ప్రతి విషయానికి, విజయానికి రెండో కోణం ఉంటుంది. ఆ రెండో కోణానికి ప్రతీకలు ఈ దశకంఠుడు (రావణుడి) ఆలయాలు.

# ఆలయాలను ఫోటో తీస్తున్నారా ?

మొదటి పేజీ తరువాయి...

- ముందుగా ఆలయం వెలుపలి నిర్మాణం అంతా ఫోటోలో వచ్చే విధంగా జాగ్రత్తపడాలి
- తరువాత నిర్మాణకళకు సంబంధించిన వివరాలను తెలియజేసే ఒక్కో భాగాన్ని క్లోజప్ షాట్స్‌లో తీసుకోవాలి.
- ఆ తరువాత దేవాలయాల లోపలి గదులను ఫోటోలకు ఎంపిక చేసుకోవాలి. గదులు చీకటిగా ఉంటాయి. ఆ చీకటిని చీల్చుకుంటూ వచ్చే కాంతి మార్గం, దీపాల వెలుగు ద్వారా లోపల అద్భుతాల్ని చూపించాలి.
- పూజారులు, బౌద్ధ సన్యాసులు, అఘోరాలు ఇలా ఆలయానికి ప్రత్యేకం అనిపించిన వాటిని ఫోటో తీసుకోవాలి.
- ఇవన్నీ వరుస క్రమంల అమర్చి ఒక ఆల్బమ్ తరహాలో తయారుచేస్తే మీరు వెళ్లి సందర్శించిన ఆలయాలు, అక్కడి శిల్ప సంపద, చారిత్రక వైభవం చక్కగా కళ్ళకు కడుతాయి.

గమనిక: ఆలయాల్లో ఫోటోలకు అనుమతులు తప్పనిసరి, ఫోటో నిషేధిత ఆజ్ఞలను తూచా తప్పకు పాటించాలి.

జులై 10న మెహెర్‌బాబా మౌనవ్రత దీక్షలు

# అవతార్ మెహెర్‌బాబా



మొదటి పేజీ తరువాయి...

ఒకసారి బాబా తన మౌనము గురించి చెపుతూ 'నా మౌనము ఒక ప్రత్యేక విశిష్టత కలిగియున్నది. సత్య పదార్థముల న్నియు ఇచ్చుట, స్వీకరించుట మౌనములోనే జరుగును.

నేను మౌనవిరమణ చేసినపుడు ఉచ్చరించు 'దివ్యపదము' భగవంతుని ఉనికి మానవుల మనస్సులలో, హృదయములలో తెలియజేయును. నా మౌన విరమణ ఎంత శక్తివంతమైనదంటే వెయ్యి ఆటం బాంబులు ప్రేల్చినపుడు ఉద్భవించేశక్తికి సమానముగా ఉండును. నేను విడుదల చేసే శబ్దము యొక్క ప్రభావము ఈ విశ్వములో నున్న సమస్త ప్రాణులకు గొప్ప ఆధ్యాత్మిక పురోగతిని కలిగించును.

నేను మౌన విరమణ చేసినపుడు ప్రపంచములో ఉన్న క్రైస్తవులు – జీసస్ క్రైస్తు రెండు రాక గురించి, బౌద్ధులు – బుద్ధుని మైత్రేయిగాను, ముస్లిములు – మహమ్మదు ఇమామ్ మోహిదీగాను, హిందువులు – కల్కి అవతారముగాను వచ్చునట్లు ఎదురుచూస్తున్నది 'నేను' అని తెలుసుకుంటారు.

నా మౌన విరమణ నా అంతట నేను చేయను. ఈ ప్రపంచములో ఉన్న తీవ్రమైన పరిస్థితులే నేను అలా చేయుటకు ప్రేరేపించును. ప్రపంచ ప్రజలంతా తీవ్ర సంక్షోభములో ఉన్నప్పుడు మాత్రమే నేను మౌనవిరమణ చేసి ఒకే ఒక శబ్దము ఉచ్చరించుదును.

ప్రపంచ ప్రజలంతా ఆధ్యాత్మిక పురోగతి పొందుదురు, కాని నాకు సంబంధించిన ప్రేమికుల హృదయాలు మాత్రమే మేల్కొల్పబడును. ఇటువంటి అవకాశము గతములో ఎన్నడూ రాలేదు మరియు ఇక ముందు ఎన్నడూ రాదు. నా మౌన విమరణ తర్వాత ప్రపంచ ప్రజలంతా ఐకమత్యముతో ఉండవలెనని గుర్తించెదరు. అసూయద్వేషములు అంతమగును. ప్రేమతత్వము వ్యాపించును. అందరూ భగవంతుడు ఒక్కడే అనే భావమును గుర్తించి సోదర భావముతో, ఐకమత్యముతో ఉండెదరు. పరిస్థితులన్నియు ఏదో ఒక రోజు, ఏదో ఒక సమయములో సరియైన క్షణము కొరకు మనకు తెలియకుండానే ఎదురుచూస్తున్నవి. ఆ క్షణము ఇక ఎంతో దూరము లేదు'. అవతామర్ మెహెర్‌బాబా మౌన వార్షికోత్సవముల సందర్భములో తన ప్రేమికులకు లైఫ్ కరిక్యులర్స్ ద్వారా ఇచ్చిన ఆదేశములు.

1. జులై 10,1954 సాయంత్రము 6 గంటల నుండి జులై 11, 1954 సాయంత్రము 3 గంటల వరకు పూర్తి మౌనముతో పాటు ఉపవాసము కూడా ఉండవలెను. ఈసమయములో ఆలోచనలు, చర్యల విషయములో స్వచ్ఛతను పాటించవలెను. 24 గంటల మౌనము, ఉపవాస సమయములో అంతరికముగా ఏదైనా ఒక భగవంతుని నామము సాధ్యమైనంత తరచుగా స్మరించుతూ ఉండవలెను. ఈ సమయములో టీ, కాఫీ గాని మూడు సార్లు త్రాగుటకు అనుమతించబడును. మంచినీళ్లు ఎన్నిసార్లైనా తాగవచ్చు. (లైఫ్ కరిక్యులర్ నెం.19)
2. తన ప్రేమికులంతా జులై 9, 1957, అర్థరాత్రి నుండి జులై 10, 1957 అర్థరాత్రి వరకు 24 గంటలు మౌనము, ఉపవాసము ఉండవలెను. ఈ సమయములో ద్రవాహారము కాని, ఘనాహారముగాని తీసుకొనగూడదు. టీ, కాఫీ కాని రోజుకు ఒకసారి మాత్రమే తీసుకోవచ్చును. మంచి నీరు కావలసినంత త్రాగవచ్చును (లైఫ్ కరిక్యులర్ నెం.35)
3. జులై 10,1958న నా ప్రేమికులెవ్వరు గత సంవత్సరముల మాదిరిగా మౌనముగాని, ఉపవాసముగాని పాటించరాదు. దానికి బదులుగా బాబా తన ప్రేమికులను ఈ క్రింది విధముగా చేయవలెనని కోరెను. జులై 9, 1958 అర్థరాత్రి (12) గంటలపుడు ఈ క్రింద తెలిపిన వాక్యమును పైకి వినబడేటట్లుగా మీ మాతృభాషలోగాని, ఇంగ్లీషులోగాని ఏడుసార్లు ఉచ్ఛరించవలెను. **Beloved God thy will has come to pass (Life Circular 39)**
4. నేను మౌన విరమన చేసి దివ్యమైన పదమును ఉచ్చరించినపుడు ఎటువంటి వివాదమునకు ఆస్కారము లేకుండా భగవంతుని ఉనికి మానవుని మనస్సులో, హృదయములో గ్రహించబడును. దాని వలన ప్రపంచమంతా భగవంతునికుఇ ఉనికి మాత్రమే కాకుండా, అనంతుడు, సర్వవ్యాపియై ఉన్నది ఒక్కడు మాత్రమేనని తెలుసుకొందురు **(Life Circular 45)**
5. జులై 10,1960 బాబా (35)వ మౌన వార్షికోత్సవము సందర్భముగా తనను ప్రేమించి విధేయులైన ఉన్న ప్రేమికులకు జులై 10 రాత్రి 8 గంటల వరకు 24 గంటలు పూర్తిగా మౌనము పాటించవలెనని కోరెను **(Life Circular 46)**

మాలలు వేసిన మా గురుస్వామికి పాదాభివందనం నమో నమః



జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పాదాభివందనం నమో నమః



పార్వతీపుత్రా నమోనమః
పరమశివా పుత్ర నమో నమః
వావర్‌మిత్రా నమో నమః
శబరిగిరీష నమో నమః





– ఎడిటర్

**ఒక చిన్నదీపం ఇంటి నిండా వెలుగును ప్రసరింపచేసినట్లే, ఒక మంచిపని లోకమంతా మేలు చేస్తుంది.**

ఆగష్టు 15 శ్రావణ మాసం ప్రారంభం...

# శుభకరం ... శ్రావణం



*శ్రీమణికంఠ సహసంపాదకులు, కోడూరు శ్రీకాంత్*

కార్తీక సోమవారం, మార్గశిర లక్ష్మీవారం... ఇలా అనడం మనకు తెలిసిందే. మిగతా మాసాలకు లేని విశిష్టత శ్రావణ మాసానికి ఉంది. అదేంటంటే... శ్రావణ మాసంలో ఒక్క శుక్రవారాలే కాదు సోమ, మంగళ, శనివారాలూ విశిష్టమైనవి.

**వరాలతల్లి వరలక్ష్మి :**

ఈ మాసంలోని పండుగల్లో మొదటిది. ఆగష్టు గరుడ పంచమి (ఆగస్టు19) తల్లి దాస్యాన్ని పోగొట్టడానికి ఎంతో కష్టపడిన మహితాత్ముడు గరుత్మంతుడు. అందుకే, శ్రీమహావిష్ణువుకు వాహన మయ్యాడు. అతడి పేరిట 'గరుడ పురాణం' అనే పురాణం ఉందంటే ఆయన విశిష్టత అర్థం చేసుకోవచ్చు. ఈరోజున గరుత్మంతుణ్ణి పూజిస్తే అపార శక్తిసామర్థ్యాలు లభిస్తాయట. శ్రావణ శుద్ధ సప్తమి. సూర్యారాధనకు విశిష్టమైన రోజు. శ్రావణ శుద్ధ ఏకాదశిని పుత్రదా ఏకాదశి అంటారు. ఈ రోజున ఏకాదశీ వ్రతం చేస్తే బిడ్డలు లేనివాళ్ళకు బిడ్డలు పుడతారు. గొడుగు దానంచస్తే ఎంతో పుణ్యం లభిస్తుంది. తరువాత వచ్చే 'దామోదర ద్వాదశి' నాడు శ్రీహరినీ, త్రయోదశి, చతుర్ధశి తిథుల్లో పార్వతీపరమేశ్వరులనూ పూజించాలి.

నమస్తే లోక జననీ నమస్తే విష్ణువల్లభే
పాహిమాం భక్తవరదే వరలక్ష్మీ నమోనమ:

శ్రావణ శుద్ధ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు (ఆగష్టు 21) వరలక్ష్మి వ్రతం చేస్తారు. అలా కుదరనివారు... ఏదో ఒక శ్రావణ శుక్రవారం నాడు చేస్తారు. ఈ వ్రతం గురించి పార్వతీ దేవికి శివుడు వివరించాడని భవిష్యోత్తర, స్కాంద పురాణాల్లో ఉంది. ఈ వ్రతం చేస్తే... స్త్రీలు సుదీర్ఘకాలం సుమంగళులుగా, భోగభాగ్యాలతో, పిల్లాపాపలతో ఉంటారని ప్రగాఢంగా నమ్ముతారు.

మాంగల్యాన్ని కాపాడే మంగళగౌరి
మ్రింగెడివాడు విభుండని
మంగళసూత్రంబు నెంత మంది నమ్మినదో

మంగళగౌరీదేవి గొప్పతనాన్ని చెప్పే ఈ పద్యం పోతన భాగవతం లోనిది. క్షీరసాగర మథనంలో పుట్టిన హాలాహలాన్ని లోకకల్యాణం కోసం పరమేశ్వరుడు స్వీకరిస్తానంటే వద్దనలేదు పార్వతీ దేవి. ఆ విషాన్ని తీసుకుని శివుడు గరళకంఠుడయ్యాడు. అందుకే, అలాంటి మంగళగౌరీదేవి నోమును ప్రతి శ్రావణ మంగళవారం నాడూ చేయాలి.

పార్వతీదేవి గౌరీదేవిగా మారిన వృత్తాంతం శివపురాణంలో ఉంది. శివుడూ, సరస్వతీదేవీ జ్ఞాన స్వరూపులు. ఇద్దరూ ధవళ వర్ణంలో మెరిసిపోతుంటారు. అందుకే వాళ్లను అన్నా చెల్లెళ్లుగా చెబుతారు. అలాగే స్థితికారకులైన నారాయణుడు, నారాయణి (పార్వతీదేవి) అన్నాచెల్లెళ్లు, అందుకే, పార్వతీదేవి కూడా విష్ణువులా నల్లగా ఉండేదట.

పూర్వం ఓసారి పార్వతీపరమేశ్వరులకు ప్రణయ కలహం వచ్చినపుడు శివుడు కొంటెగా 'నల్లనిదానా (కాళీ) అన్నాడట. అప్పుడు అమ్మవారికి కోపం వచ్చి తన నల్లని రంగు పోయి చక్కటి శరీరవర్ణం కావాలని తపస్సు చేయాలనుకుందట. మరుక్షణమే నల్లనిరంగు పోయి, గౌరవర్ణం (ఎరుపు)లోకి మారిందట. అందుకే అమ్మవారికి 'గౌరి' అని పేరు వచ్చింది. అలాంటి గౌరీదేవిని పూజిస్తే సకల శుభాలూ కలుగుతాయని శివుడు చెప్పాడట. అప్పట్నుంచీ శ్రావణ మంగళవారాల్లో మంగళగౌరీ వ్రతం చేయడం ఆచారంగా వస్తోంది.

ఇంకా శ్రావణంలో సోమవారాలూ, శనివారాలూ చాలా విశిష్టమైనవి. సోమవారాల్లో సోమవారం వ్రతం చేసి శివుణ్ణి పూజించాలి. శనివారాల్లో ఇలవేల్పును విశేషంగా పూజిస్తారు.

విశిష్ట పౌర్ణమి

శ్రావణ పౌర్ణమి (ఆగష్టు 29)కి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. దీన్ని రాఖీపౌర్ణమిగా, జంధ్యాల పౌర్ణమిగా జరుపుకుంటారు. సంతోషిమాతా ఈ రోజునే అవతారం స్వీకరించారు. లక్ష్మీదేవికి ధనాధిపత్యం అనుగ్రహించిందీ, సరస్వతీదేవికి అక్షరాభ్యాసం చేసిందీ హయగ్రీవుడేనట. ఆయనే అగస్త్య మహర్షికి... ఎంతో విశిష్టమైన 'లలితా సహస్రనామాల'ను చెప్పాడు.

సంకష్టహర చతుర్థి.... వినాయకుడికి ఎంతో ఇష్టమైన తిథి. ఏడాదిలో వచ్చే 12 కృష్ణపక్ష చతుర్థుల్లోనూ సంకష్టహర చతుర్థి వ్రతాన్ని చేయాలట. అలా చేయలేని వాళ్లు శ్రావణ కృష్ణ చతుర్థినాడైనా ఈ వ్రతాన్ని చేస్తే చాలు... గణపతి కృపకు పాత్రులవుతారట.

శ్రావణ బహుళ అష్టమి... కృష్ణాష్టమి.. ఈ రోజున గోవిందుణ్ణి భక్తి శ్రద్దలతో ఆరాధించి, కృష్ణుడికి ఇష్టమైన పాలు, పళ్ళు, వెన్న, మీగడ నైవేద్యంగా పెట్టాలి.

ఆ తరువాత వచ్చే ఏకాదశినాడు ఏకాదశి వ్రతాన్ని ఆచరిస్తే కోరిన కోర్కెలన్నీ నెరవేరతాయట. అందుకే దీన్ని కామికా ఏకాదశి అంటారు. ఈ రోజున వెన్న దానం చేస్తే విశేష ఫలం లభిస్తుందట. శ్రావణ బహుళ అమావాస్యను పోలాల అమావాస్య అంటారు. ఈరోజు పాడిపశువులను పూజిస్తారు. లక్ష్మీనారాయణులకూ, పార్వతీ పరమేశ్వరులకూ ఎంతో ఇష్టమైన శ్రావణంలో భక్తిశ్రద్ధలతో వాళ్లను ఆరాధిస్తే విశేష ఫలితాలు లభిస్తాయి.

# చిరస్మరణీయులు... త్యాగధనులు

- **స్వాతంత్ర్య సమరంలో జిల్లా వాసులు**
- **గుత్తికి వన్నె తెచ్చిన పట్టు కేశవపిళ్లై**

శ్రీమణికంఠ సంపాదకులు

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పట్టుకేశవ పిళ్లై పనిచేశారు. కార్మికులు, కర్షకులు, నిరుపేదలు, బడుగుల బాగు కోసం ఆయన నిరంతరం శ్రమించారు. నిస్వార్థంగా ఆయన ప్రజాసేవకు పరితపించారు. స్వాతంత్ర్యోద్యమంలో కదం తొక్కారు. బ్రిటీష్ పాలకుల అన్యాయాలు, అక్రమాలను ధైర్యంగా ఎదుర్కొన్నారు. తమిళనాడులోని ఉత్తర ఆర్కాటు జిల్లా పట్టు గ్రామంలో కేశవపిళ్లై వెంకటాచలం పిళ్లై, సుబ్బమ్మలకు 1855లో జన్మించారు. ఆయన 1878లో మెట్రిక్యులేషన్ పూర్తిచేసిన పిళ్లై రాణిపేట, తిరుత్తణి, మాడుపాకల్లో రెవిన్యూ కచేరిలో గుమాస్తాగా పనిచేశారు. 1880లో ఆయన సెకండ్ గ్రేడు లా పరీక్ష రాశారు. ఆయన సేలం జిల్లా ప్రభుత్వ కార్యాలయ గుమాస్తాగా పనిచేస్తూ గుత్తికి వచ్చారు. ఆయన పత్రికా విలేకరిగా కొనసాగుతుండేవారు. 1882లో సేలంలో జరిగిన మతఘర్షణను గురించి వార్తా సేకరణ బాధ్యతలు తీసుకుని సేలం వెళ్లిపోయారు. తరువాత ఆయన తిరిగి గుత్తికి వచ్చి స్థిరపడ్డారు. 1884లో గుత్తిలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా నెలకొన్నప్పుడు సమీక్షించేందుకు అప్పటి కలెక్టర్ క్రూక్‌షాంక్ ఇక్కడికి రాగా ఆయన తాగు నీటి సమస్యతో పాటు9 ఇతర ప్రజాసమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ఆయన చొరవను మెచ్చుకున్న కలెక్టర్ ఆయన్ను జిల్లా బోర్డుసభ్యుడిగా నియమించారు. తరువాత ఆయన అంచెలంచెలుగా గుత్తి తాలూకా బోర్డు అధ్యక్షుడిగానూ, జిల్లా బోర్డు అధ్యక్షుడిగానూ ఎన్నికయ్యారు. దశాబ్ధం పాటు ఆయన అనంతపురం జిల్లాబోర్డు అధ్యక్షుడిగా కొనసాగారు. అనేక ప్రాంతాలలో పాఠశాలలు, ఆసుపత్రులు నెలకొల్పారు. 1931లో అనంతపురం జిల్లాను రద్దుచేసి పరిసర జిల్లాల్లో కలపాలన్న ప్రతిపాదనకు తీవ్రంగా వ్యతిరేకించారు. 1885 డిసెంబర్ 28న బొంబాయిలో జరిగిన జాతీయ కాంగ్రెస్ తొలి సమావేశానికి రాయలసీమ నుంచి ఆయన ఒక్కరే వెళ్లారు. జాతీయ కాంగ్రెస్‌కు ఆయన సహాయ కార్యదర్శిగా కూడా పనిచేశారు. 1893 అక్టోబర్ 3న గుంతకల్లు సమీపంలో సిపాయిలు ఇద్దరు మహిళలపై అత్యాచారానికి ప్రయత్నించగా రైల్వేగేట్ కీపర్‌గా పనిచేస్తున్న గూళ్యపాల్యం హంపన్న వారిని ఎదురించారు. ఆగ్రహించిన సిపాయలు అతణ్ని తుపాకులతో కాల్చిచంపారు. ఈ విషయాన్ని ఆయన హిందూ పత్రికకు రాసి సంచలనం సృష్టించారు. ప్రజలతో విరాళాలు పోగుచేసి హంపన్నకు స్మారక స్థూపంను నిర్మించారు. దాన్ని కూల్చాలని ప్రయత్నించిన ఆంగ్లేయులను ఆయన ఎదిరించారు. జిల్లా ప్రజలు ఆయన్ను నానాసాహెబ్‌గా కీర్తించగా బ్రిటిష్ ప్రభుత్వం దివాన్ బహుదూర్‌గా బిరుదు ఇచిచంది.

త్యాగనిరతికి జోహార్



నల్లమాడ ప్రాంతంలో బ్రిటీష్ పాలకులకు వ్యతిరేక పోరాటాలకు కుదవలేదు. ఆంగ్లేయుల తుపాకీ తూటాలకు ఎదురు నిలిచి పోరాడిన ఈ ప్రాంతపు సమరయోధులు జోహార్లు అందుకుంటున్నారు. మండలంలోని బసిరెడ్డిపల్లికి చెందిన దివంగత వెంకటరెడ్డి, కురుమాల పెద్దగంగిరెడ్డి, దొన్నికోట బాలిరెడ్డి, మాబూసాబ్, ఆదిమూర్తిరావు, పులగంపల్లి నాగభూషణ ఉద్యమకారుల్లో ఉన్నారు. 1940లో మహాత్మాగాంధీ కదిరి పర్యటన సందర్భంగా వీరు గాంధీ ఉపన్యాసానికి ఆకర్షితులయ్యారు. అప్పటి నుంచి బ్రిటీష్ పాలకులకు వ్యతిరేక ఉద్యమాల్లో వీరు చురుకైన పాత్ర పోషిస్తూ ఉద్యమాలను బలోపేతం చేశారు. కల్లూరి సుబ్బారావు, నీలం సంజీవరెడ్డి, నల్లమాడ, కదిరి మండలాలకు చెందిన ఆదిమూర్తి శర్మ, శ్యామమూర్తిల నాయకత్వాల్లో వీరు స్వతంత్ర్య ఉద్యమాలు సాగించారు. క్విట్ ఇండియా ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహాల్లో పాల్గొన్నారు. పెనుకొండ గగన్‌మహల్, నల్లమాడ, బుక్కపట్నం మండలాల పరిధిలోని దట్టమైన అటవీ ప్రాంతంలో అంగ్లేయులు విడిది కోసం నిర్మించిన బంగ్లాను వీరు దహనం చేశారు.

## ఆ పాత జ్ఞాపకం... స్వేచ్ఛకు చిహ్నం



అనంతపురం అనగానే గుర్తుకు వచ్చేది గడియార స్తంభమే. దీనికి ఎంతో చరిత్ర ఉంది. ఇది ఎందరో మహనీయుల కృషి ఫలితంగా నిర్మితమైంది. స్వాతంత్ర్యోద్యమం స్మారక చిహ్నమే గడియార స్తంభం. బ్రిటీష్ సామ్రాజ్యవాద శక్తుల బానిసత్వం నుంచి భారతీయులు విముక్తి పొందిన తేది 15-8-1947 నాడు గడియార స్థంభాన్ని నిర్మించారు. నాలుగు ముఖాలు కనిపిస్తున్నా అష్టభుజాలతో 47 అడుగుల ఎత్తు, 15 అడుగుల వెడల్పుతో దీన్ని నిర్మించారు. 15 అడుగుల వెడల్పు 15వ తేదిని, అష్ట భుజాలు 8వ నెలను, 47 అడుగుల ఎత్తు 1947వ సంవత్సరాన్ని స్ఫురించేలా దీన్ని నిర్మించడం విశేషం. భారతీయులకు స్వాతంత్ర్యం ఇచ్చేందుకు 1945లో కేబినెట్ మిషన్ భారత్‌లో పర్యటించింది. అప్పట్లో అనంతకు కూడా వచ్చినట్లు చరిత్ర చెబుతోంది. 1945లోనే జిల్లాలోని ప్రముఖులు రూ. 30 వేలు వసూలు చేశారు. ఆ నిధులతో టవర్‌క్లాక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అప్పటి జిల్లా కలెక్టర్ రాజనాల కోటేశ్వరేరావు చేతుల మీదుగా ప్రారంభమైంది. టవర్‌క్లాక్‌కు రెండు శిలాఫలకాలను ఏర్పాటు చేశారు. ఒక దాంట్లో ప్రారంభోత్సవ వివరాలు, మరో శిలాఫలకంపై విరాళాలు అందజేసిన వారి పేర్లున్నాయి. కేవీ రావు ప్రణాళిక ప్రకారం, అప్పటి మునిసిపల్ కమీషనర్ నాగభూషణనాయుడు దీని నిర్మాణానికి కృషి చేశారు.




**మండల కన్వీనర్‌గా మా ఎంపికకు కృషి చేసిన**
**మంత్రివర్యులు శ్రీ పల్లెరఘునాథరెడ్డి గారికి మరియు**
**జెడ్‌పిటిసి పిట్టా ఓబుళరెడ్డి గారికి, యం.పి.పి ఇస్మాయిల్ గారికి**
**కృతజ్ఞతాభివందనములు.**
టి.డి.పి. మండల నాయకులకు,కార్యకర్తలకు, మిత్రులకు,
టి.డి.పి. సర్పంచ్‌లకు, యం.పి.టి.సి.లకు, మండల ప్రజలకు

**స్వాతంత్ర్య దినోత్సవ మరియు**
**రంజాన్ శుభాకాంక్షలు...**



**లక్కినేని రామానాయుడు,**
టి.డి.పి. మండల కన్వీనర్,
ఓ.డి.చెరువు మండలం.


**అభినందించడమే తప్ప, అసూయ పడకుండా ఉండటం మంచి లక్షణం**

# నాటి పెద్దకొండ... నేటి పెనుకొండ



పెనుకొండకు ఆ పేరు ఎలా వచ్చింది...

పూర్వం ఘనగిరిగా పిలువబడే ఈ ప్రాంతంలో ఘనగిరి, ఘనాద్రిగిరి, సురగిరి, ఘనాచలం, వెంకటాచలపతి అనే 5 పెద్ద కొండలు 3 వేల మీటర్ల ఎత్తులో కొన్ని వేల అడుగుల చుట్టు కొలతతో ఉండడం వల్ల దీనిని పెద్ద కొండ గల ఊరు అని పిలిచేవారు. కాలక్రమేణ అది పెనుకొండగా రూపాంతరం చెందింది.



**నాలుగు వంశాలకు చెందిన 24 మంది రాజుల పరిపాలన**

నాటి ఘనగిరే నేటి పెనుకొండ. ఈ ప్రాంతాన్ని సంఘమ వంశం, సాలువ వంశం, తులవ వంశం, అరవీటి వంశం అనే నాలుగు వంశాలకు చెందిన 24 మంది రాజులు పరిపాలించారు. వారి పాలనలో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందింది. తులువ వంశానికి చెందిన శ్రీకృష్ణదేవరాయలు పెనుకొండను రెండవ రాజ ధానిగా చేసుకుని 1509 నుండి 1529 సుమారు 20 సంవత్సరాలు పరిపాలన చేశారు. ఈ ప్రాంతంలో ప్రాచీన కట్టడాలైన గగన్‌మహల్, కొండపైన ఖిల్లా, లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, బసవన్న బావి, తిమ్మరసు బందీఖానా, సమాధి, గాలిగోపురం, ఊరివాకిలి ఆంజనేయస్వామి, కాశీవిశ్వేశ్వర, రామభద్రాలయం, ఐముక్తేశ్వర ఆలయం, జైన దేవాలయం, పాలక్కరి, వనరక్కరి బావులు, కోట గోడలు, బాబయ్యస్వామి దర్గా ఇప్పటికీ పర్యాటక ప్రేమికులను ఆకర్షిస్తున్నాయి.

**పెనుకొండను పాలించిన రాజులు :**

పెనుకొండను 3వ శతాబ్దం నుండి 12వ శతాబ్దం వరకు జైన దిగంబరులు, 13 శతాబ్దం నుండి 15వ శతాబ్దం వరకు తులవ వంశస్తులు, 1664లో మరాఠ యోధుడు ఛత్రపతి శివాజి ఆక్రమించి వెళ్లారు. మరలా అరవీటి వంశుస్తులైన 2వ రంగరాయలు 3వ శ్రీరంగరాయలు 17 వశతాబ్దంలో టిప్పుసుల్తాన్ పరిపాలన జరిగినది. తదనంతరం బ్రిటీష్ పరిపాలనలో పెనుకొండ అభివృద్ధి చెందినది. వీరిపాలనలో 19వ శతాబ్దంలో ఢిల్లీ బార్ట్, విక్టోరియా రాణిలు ఇక్కడ ఆసుపత్రికి, కార్యాలయం, చర్చి, సమావేశ భవనం, జైలు, బాలికల పాఠశాల వంటి 9 భవనాలు కట్టించారు.

**దేవాలయాల పట్టణం :**

దేశంలో ఏ పట్టణంలో లేనివిధంగా పెనుకొండలో 365 దేవాలయాలు వివిధ రాజులు నిర్మించారు. పట్టణానికి నలువైపులా 40 మైళ్ల విస్తీర్ణంలో ఈ దేవాలయాలను నిర్మించారు. పర్యాటక ప్రేమికులను ఇది ఎంతో ఆకర్షిస్తోంది.

**గగన్‌మహల్ :**



పరిపాలన సౌలభ్యం కోసం శ్రీకృష్ణదేవరాయల పూర్వికులైన వీరేవిజయరాయలు 14వ శతాబ్దంలో నిర్మించారు. కృష్ణదేవరాయల కాలంలో ఇది వేసవి విడిదిగా సభ సమావేశాలకు ఉపయోగించేవారు. తలపాగా చుట్టి ఈ కట్టడంపైకి చూస్తే తలపాగా పడిపోయేదట. గగనాన్ని అంటే విధంగా నిర్మించారు కాబట్టి దీనికి గగన్‌మహల్ అనే పేరొచ్చింది. కాలక్రమంలో బ్రిటీష్ వారు సమావేశపు భవనంగా దీనిని నిర్మించారు.

మండు వేసవిలో సైతం గగన్‌మహల్‌ల్లో ఏసీని తలపించే విధంగా చల్లగా ఉంటుంది. దీనికి కారణం దీని నిర్మాణంలో రాయి ఇటుకతో పాటు బెల్లం, సున్నం, రాతినార, కోడిగుడ్డు తెల్లసోన, సముద్రపు ఇసుక, గవ్వలు, ఎర్ర ఇసుక, తెల్ల ఇసుక స్పటికాలను గానుగలతో రుబ్బి పటిష్టమైన వజ్రపు గారతో నిర్మించారు. కావున ఇది మండు వేసవిలో సైతం చల్లగా ఉంటుంది.

**తిమ్మరసు బందీఖానా, సమాధి**



రాయలవారి మహామంత్రి తిమ్మరసు బందిఖాన, సమాధి ఇక్కడే ఉనాకనయి. ఆయన్ను రాయల వారు ఎందుకు బందిఖానాలో ఉంచవలసి వచ్చిందంటే వివాహమై సంతానం కలగకపోవడంతో రాయలవారు తన ఇద్దరు భార్యలైన తిరుమలాదేవి, చిన్నాదేవిలతో కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమలలో వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామిని సంతానం కోసం ప్రార్థించగా స్వామి దయవల్ల వారికి ఒక మగపిల్ల వాడు జన్మించాడు. ఆ బాలునికి తిరుమలరాయుడు అనే నామధేయంతో పెరిగాడు. బాలునికి 5 సంవత్సరాలు వయస్సు వచ్చేసరికి యువరాజుగా ప్రకటించి రాజ్యాభిషేకున్ని చేశారు. ఈ పని ఎంత మాత్రం సహించన తిరుమలాదేవి ఆ బాలున్ని విషప్రయోగంతో చంపించి ఆ నింద తిమ్మరసుపై వేశారు. ఇది నిజమని నమ్మిన రాయలవారు అప్పాజీని ఖైదిచేసి కనుగుడ్లు తొలగించాల్సిందిగా ఆజ్ఞాపించాడు. తరువాత నిజం తెలుసుకుని ఆయన్ను క్షమాపణ కోరాడు. వృద్ధాప్యంలో తరువాత అప్పాజి మరణిస్తే ఆయన్ను రాజ లాంఛనాలతో వీరన్నకొండ వెనుక భాగానా ఖననం చేశారు.

భోగసముద్రం చెరువు

దీనిని హరహర రాయలు బుక్కరాయల కాలంలో త్రవ్వించారు. నిర్మాణ విశిష్టత ఏంటంటే కొండపైన గల రెండు చెరువులు నిండితే బోగసముద్రం చెరువలోకి నీరు వస్తాయి. ఈ చెరువు నిండితే అంతర కాలువ ద్వారా పాలక్కరి బావిలోకి వస్తాయి. అది నిండితే వసరక్కర బావిలోకి వస్తాయి. కాని ఇది నిండదు. ఎండిపోదు. దీనికి సీతవక్కరి అని మరో పేరు ఉంది. ఈ బావినీటిని విజయనగర రాజుల కాలంలో త్రాగటానికి ఉపయోగించేవారు.



**ఆధార్‌దేవి అనే పేరున్న ఆలయం ఉందా ? ఉంటే ఎక్కడో తెలుసా ?**

**రాజస్థాన్ రాష్ట్రంలోని మౌంట్ అబూ ప్రాంతంలో 'ఆధార్‌దేవి' ఆలయం ఉంది.**

**ఇందులో కొలువున్న మాతదుర్గాదేవిగా పూజలు అందుకుంటోంది.**

**కొండల మధ్య ఉన్న అడవిలో ఈ ఆధార్ దేవత కొలువై ఉంది.**

స్వాతంత్ర్య దినోత్సవ మరియు రంజాన్ శుభాకాంక్షలు
మండల ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ మరియు రంజాన్ శుభాకాంక్షలు

కంచిరమణ
మండల టిడిపి నాయకులు, ఓడిసి

పీట్ల హనుమంతు
క్లాసిక్ టైలర్స్, ఓ.డి.సి.

యర్రదొడ్డి రామారావు
యం.ఆర్.పి.ఎస్. కార్యకర్త, ఓ.డి.సి.



# యానిమేషన్ ఆల్బమ్స్ జోరు

- భక్తి కోసం ప్రత్యేక ఆల్బమ్స్
- యువతరానికి ప్రత్యేక పాటలు
- చిన్నారులను ఆకర్షించేలా చిత్రీకరణ

మార్కెట్లో యానిమేషన్ ఆల్బమ్స్ జోరు పెరిగింది. ప్రస్తుత ట్రెండ్‌కు తగ్గట్లుగా వాటిని రూపొందిస్తున్నారు. గతంలో రీమిక్స్ పాటలను యూత్ కోసం విడుదల చేస్తున్న పలు సంస్థలు ప్రస్తుతం యాని యేషన్ రూపంలో వాటిని అందుబాటులోకి తీసుకువస్తు న్నాయి. ఇక చిన్నారుల కోసం వెరైటీ చిత్రీకరణతో వారి మనోభా వాలకు తగ్గట్లుగా యానిమేషన్‌తో పలు పురాణగాధలు, కథలను సైతం తీర్చిదిద్దుతున్నారు. దీనితో యానిమేషన్ ఆల్బమ్స్ పట్ల ఆసక్తి పెరుగుతోంది.

**భక్తిని పెంచే గోవిందనామాల...**

ఆపదమొక్కలవాడు శ్రీ వేంకటేశ్వరస్వామిని స్మరించుకు నేలా ఎన్ని పాటలు విన్నా భక్తులకు ఇంకా వినాలనిపిస్తుంది. సైబర్ విలేజ్ సంస్థ 'డివోషనల్ 3డి యానియేషన్ వీడియో ఆల్బమ్స్' సీరిస్‌లో భాగంగా గోవిందా హరి గోవిందా అంటూ 'గోవింద నామాలు' రూపొందించింది. గోవింద నామాలకు అర్థాలను చూపిస్తూ ముక్కోటి దేవతలు, సకలచరాచర ప్రాణికోటి, భక్తులు శ్రీవారి పుణ్యతీర్థాలలో గోవింద నామస్మరణ చేసుకుంటూ శ్రీవారిని సేవించుకోవడం దీనిలో దృశ్యీకరించారు. ఎవరూ ఊహించని సరికొత్త కాన్సెప్ట్‌తో, భారీ సెట్టింగ్‌లతో పూర్తిస్థాయి యానిమేటెడ్ క్యారెక్టర్స్‌తో ఇది రూపొం దింది. 108 నామాలతో ప్రతి నామం యొక్క అర్థం, ప్రాముఖ్యత, విశిష్టతలను కళ్లకు కట్టినట్లుగా అందరికీ అర్థమయ్యే రీతిలో తయారు చేశారు. ఈ ప్రయత్నానికి రెండున్నరేళ్లు పట్టింది. ఈ ఆల్బమ్‌కు కాన్సెప్ట్, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు పెండ్యాల రాంబాబు నిర్వహిం



చారు. దీనిలో సురేష్, శ్రీలత, గోవిందరాజులు వారి శాఖలకు ప్రాతినిధ్యం వహించారు. ఈ ఆల్బమ్‌కు జె. రాజశేఖర శర్మ సంగీత దర్శకత్వం వహించగా, అనుదీప్,పృధ్వీచంద్ర, సిద్ధార్థ, షామిలి, ప్రదీప్తి స్వరాన్ని అందించారు. టెలివిజన్, హోమ్ ఎంటర్‌టైన్ మెంట్, మొబైల్ వినియోగదారులను దృష్టిలో ఉ ంచుకుని అన్ని వయసుల వారిని అలరించేలా భారతీయ భాషల్లో ఈ ఆల్బమ్‌ను తయారుచేశారు. ఈ ఆల్బమ్ ప్రముఖ దేవాలయాలు, మ్యూజిక్, బుక్‌షాపులలో లభి స్తుంది. ఆ ఆల్బమ్ కోసం సెమీరియలస్టిక్ యానిమేషన్‌ను వినియోగించారు.

**ఆకట్టుకునే పంచతంత్ర:**

సైబర్ విలేజ్ సొల్యూషన్స్ సంస్థ మొదటిగా 2డి యానిమేషన్ ప్రొడక్ట్ పంచతంత్రను నిర్మించింది. ఆ తరువాత 3డి యానిమేషన్లో అరేబియన్ నైట్స్‌లోని ఆలీబాబా 40 దొంగలు లఘుచిత్రాన్ని వీడియో ఆల్బమ్స్‌లతో పాటు భగీవద్గీత, అన్నమయ్య కీర్తనలు రూపొందుతున్నాయి. వివిధ దేవుళ్లకు సంబంధించి భక్తిపా టలు, ప్రార్థనలు, భజనలు, శ్లోకాలు ఉన్నాయి.హనుమాన్ చాలీసా, శివస్తుతి, సాయి హారతులు, నిత్యదైవ ప్రార్థనలు, మహిషా సురమర్థిని, గీత గోవిందం, శ్రీకృష్ణ భక్తిగీతాలు, గణేష్ ఆరాధనలు, స్వామియే శరణం అయ్యప్ప వంటి పది ఆల్బమ్స్‌ను దేశంలోని అన్ని ప్రధాన భాషల్లో సబ్‌టైటిల్స్‌తో విడుదల చేసేందుకు సైబర్ విలేజ్ సొల్యూషన్స్ సంస్థ ప్రయత్నిస్తోంది.

**పోగో:** ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, తమిళం వంటి అనేక భారతీయ భాషల్లో కార్యక్రమాలను ప్రసారం చేస్తోంది పోగో ఛానెల్. ఈ ఛానెల్‌లో వినోదంతో పాటు బాబ్‌ది బిల్డర్, ఫాక్, హేగ్మెర్, మైట్లీ రాజు వంటి కార్యక్రమాలు ప్రసారమవుతున్నాయి. ఇవి వినోదంతో పాటు విజ్ఞానాన్ని కూడా అందిస్తున్నాయి.

**ఖుషి:** చిన్నారులు ఖుషీఖుషీగా చూసే ఛానెల్ ఇది. ఎప్పుడూ వారిని నవ్వించే కార్యక్రమాలనే ప్రసారం చేసే ఈ ఛానెల్ కూడా ఇటీవల చిన్నారులు మంచి అలవాట్లు నేర్చుకునేలా, మంచి పౌరులుగా ఎదిగేందుకు దోహదపడే కార్యక్రమాలను ప్రసారం చేస్తోంది. చిన్నారులకు మంచి అలవాట్లను ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా నేర్పాలని భావిస్తోంది. ఔ

**– పచ్చార్ల సురేష్ నాయుడు, (ఎస్.ఎన్.ఎస్. స్టుడియోస్) ఆనిమేషన్ డైరెక్టర్**

# జులై -31న గురుపౌర్ణమి పర్వదినం

ఒక పకీరుగా మనమధ్య తిరిగిన కలియుగైదవం సాయిబాబాకి ఇప్పుడు ఊరూరా దేవాలయాలు వెలిశాయి. ఆయన జీవితచరిత్ర భక్తులకి పవిత్ర పారాయణ గ్రంథమైంది. కంటికి రెప్పలా కాపాడే సాయిబాబాని సద్గురువుగా ఆరాధిస్తారు. దైవంగా పూజిస్తారు. ముఖ్యంగా గురుపూర్ణిమనాడు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు8, భజనలతో షిర్డీ స్వర్గదామాన్ని తలపిస్తుంది. అసలు గురుపూర్ణిమ విశిష్ట పర్వదినం ఎలా అయ్యిందంటే.. 1906లో తాత్యాసాహెబ్ సూల్కర్ గురుపూర్ణిమ రోజున సాయిబాబా తాత్యాలకు స్తంభాన్ని పూజించుకొమని చెప్పాడు. మాధవరావ్ దేశ్‌పాండే మసీదులోకి వెళ్ళగా అతనిక్కూడా అదేమాట చెప్పాడు. అయితే మాధవరాౕ సాయి బాబా ప్రత్యక్షంగా కనిపిస్తుండగా స్తంభాన్ని పూజించడమేంటని తిరస్కరించి బాబానే పూజిస్తారని చెప్పాడు. బాబా మొదట ఒప్పు కోలేదుగాని తర్వాత అందుకు అంగీకరించాడు. దాదాసాహెబ్ కేల్క ర్‌కు ఈ సంగతి తెలీదు. తాత్యాకోతే బీపాటిల్‌ను పిలిపించారు. దాసగణు మహరాజ్, లక్ష్మీబాయి షిండే, మహల్సాపతి, నానాసాహెబ్ చందోర్కర్, హరి సీతారాం దీక్షిత్, అబ్దుల్ బాబా, అన్నా సాహెబ్ దబోల్కర్, భాగోజీ షిండే, బయజాబాయి తదితరులంతా కలిసి పూజలకు కావసిన సామాగ్రినంతా సమకూర్చారు. బాబాకు ధోవతి సింగారించారు ఘనంగా పూజించారు.

సాయిబాబాబ ఓ క్షణం కళ్ళు మూసుకొని తెరిచాడు. ఆయన కళ్ళలో అంతులేని కారుణ్యం తొణికిసలాడింది. అప్పుడు బాబా ఈ ఫకీరుని మీరెంతగానో ఆరాధిస్తున్నారు మీరంతా నన్ను దేవుడిగా భావిస్తున్నారు. అల్లా మాలిక్ ! కానీ, నేను దేవుణ్ణి కాను. సేవకుని మాత్రమే మీకు తండ్రి లాంటివాణి. మీరంతా నావల్ల లబ్ది పొందాలి. మీరు ఇహలోక సుఖాలకు బానిసలు కాకుండా పరలోక చింతన కలిగించడమే నా బాధ్యత. ఏది నిజమో గ్రహిం చండి. సుఖశాంతులతో హాయిగా జీవించండి. మిమ్మల్ని సంతోషంగా వుంచడమే ఈ సాయి అవతార లక్ష్యం. అందరి దేవుళ్ళలాగే నన్ను కూడా చిత్రాన్ని చేసి ఫోటోలో బంధిస్తే ఈ ఫకీరుకు ప్రయోజనంలేదు. నన్ను గురువుగా భావించి భారమంతా నామీద మోపండి. అంతా నేను చూసుకుంటాను. ఒకటి గుర్తుంచుకోండి. ఇప్పటి మీ చర్యలే భావిజీవితానికి, వచ్చే జన్మలకు పునాది. కనుక మీరు దైవారాధనలోనే గడపాలి. ఈ వ్యాసూపర్ణిమను గురుపూర్ణిమగా పూజించాలి జీవితాన్ని ఆనందమయం చేసుకోండి. అంటూ బాబా చెప్పగా భక్తులు పారవ శ్యంగా తలలూపారు. నాడు షిర్డీలో మొదలైన గురుపూర్ణిమ ఇప్పుడు మూడు రోజులపాటు మహావైభవొస్త్రంగా జరుగుతోంది. షిర్డీలో హిందువులు మాత్రమే కాదు క్రిస్టియన్లు, ముస్లింలు, ఇంకా ఇతర మతస్తులు కూడా విచ్చేసి గురుపూర్ణిమ ఉత్సవాల్లో పాలుపుంచు కుంటారు.

– కోడూరు శ్రీకాంత్, సహ సంపాదకులు




**మండల మహిళా అధ్యక్షురాలుగా నా పై నమ్మకంతో ఎంపిక చేసిన మంత్రివర్యులు శ్రీపల్లెరఘునాథరెడ్డిగారికి కృతజ్ఞతాభివందనములు.**

మరియు జెడ్‌పిటిసి పిట్టాఓబుళరెడ్డి గారికి, యం.పి.పి. ఇస్మాయిల్ గారికి ధన్యవాదములు



టి.డి.పి. మండల నాయకులకు,కార్యకర్తలకు,
మహిళా నాయకులకు, కార్యకర్తలకు,
శ్రేయోభిలాషులకు, టిడిపి సర్పంచ్‌లకు,
మండల ప్రజలకు, యం.పి.టి.సి.లకు
స్వాతంత్ర్య దినోత్సవ మరియు రంజాన్ శుభాకాంక్షలు

**ఇడగొట్టు వైదేహి,**

టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు,
(గాజుకుంట్లపల్లి)ఓ.డి.సి.



**టిడిపి మండల బీసి సెల్ ప్రధాన కార్యదర్శిగా నాపై నమ్మకంతో ఎంపికకు చేసిన మంత్రివర్యులు శ్రీ పల్లెరఘునాథరెడ్డి గారికి కృతజ్ఞతాభివందనములు**

**మరియు జెడ్‌పిటిసి, యం.పి.పి.లకు కృతజ్ఞతాభివందనములు**

టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు,
టి.డి.పి. సర్పంచ్‌లు, యం.పి.టి.సి.లకు,
మండల ప్రజలకు శుభాకాంక్షలు...



**ఇడగొట్టు వెంకటరమణ,**

టిడిపి మండల బిసిసెల్ ప్రధానకార్యదర్శి,
రామిరెడ్డిపల్లి, ఓ.డి.సి. మం॥

**మస్తాన్ విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్**

విద్యార్థుల స్థాయి ఏదైనా విశిష్ట ఫలితాలు మావే




**నర్సరీ నుండి**

**10వ తరగతి వరకు**

**మెయిన్ రోడ్,**

**ఓ.డి.చెరువు - 515 561**

**Cell: 9440521547, 9440454191**





లక్షసార్లు ఆలోచించినా, ఒక్కసారి కూడా పనిచేయడానికి పూనుకోకపోతే ప్రయోజనం ఉండదు.

# కళలను ప్రోత్సహించి జీవం పోయండి'



ఓ.డి.సి. :

మారుతున్న సమాజంలో కళలు అంతరించి పోతున్నాయని, వాటిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించి కళలకు జీవం పోయాల్సిన అవసరం ఉందని మండల ప్రత్యేకాధికారి శివప్రసాద్‌రాజు, ఎంపీపీ ఇస్మాయిల్ పేర్కొన్నారు. స్థానిక ఆంజనేయస్వామి దేవస్థానం ఆవరణంలో జానపదవృత్తికళాకారుల సంఘం, ప్రజానాట్యమండలి సంయుక్తంగా పచ్చార్ల ఆంజనేయులు నాయుడు, రమణ ఆధ్వర్యంలో కళాగురువు బాబాసాహెబ్‌పల్లి ఎస్. సూర్యనారాయణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మోహన్‌దాస్, ఎంపీడీఓ శ్రీరాములు మాట్లాడారు. ప్రతి ఏటా మార్చి నెలలో ప్రపంచ రంగస్థల దినోత్సవంలో భాగంగా కళాకారులను ప్రోత్సహించడం సంప్రదాయమన్నారు. జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన హార్మోనిస్టు సూర్యనారాయణ కళారంగాల్లో 50ఏళ్లుగా వివిధ రంగస్థల కార్యక్రమాల్లో రాణిస్తూ అందరి మన్ననలు పొందారన్నారు. అనంతరం సూర్యనారాయణకు దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వెంకటరమణ, పశువైద్యాధికారి శ్రీరాములు నాయక్, ఆజాద్, ఆర్ఐ వెంకటరమణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**జానపద కళాకారులకు గుర్తింపు కార్డులు పంపిణీ :**

మండలంలోని భజన, జానపద కళాకారులకు ఆ సంఘం అధ్యక్షుడు పచ్చార్ల ఆంజనేయులునాయుడు ఆధ్వర్యంలో తహసీల్దార్ మోహన్‌దాస్, ఎంపీపీ ఇస్మాయిల్, స్పెషల్ ఆఫీసర్ ప్రసాద్‌రాజు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. మండలంలోని ఆకుతోటపల్లి, చింతమానుపల్లి, ఎంబీ క్రాస్, తదితర గ్రామాలకు చెందిన 130 మంది కళాకారు లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. కార్య క్రమంలో ఎంపీటీసీలు గంగన్న, తులసీబాయి, శంకర నాయురడు, ఉషారాణి, ప్రజానాట్య మండలి రమణ, శ్రీరాములు, వీరనారాయణ, బోగాదప్ప, లక్ష్మీనారాయణ, గంగులస్వామి, రామాంజి, కుళ్ళాయప్ప పాల్గొన్నారు.

# సేవే ధ్యేయం

## ఫాదర్ ఫెర్రర్ జన్మదినం సందర్భంగా



శ్రీమణికంఠ ప్రతినిధి, ఓ.డి.సి.

ఆర్డీటి ఫాదర్ ఫెర్రర్ సేవా గుణాన్ని మాకు కూడా నేర్పించి వెళ్లారని ఓ.డి.చెరువు మండలానికి చెందిన పలువురు మహిళలు తెలిపారు. మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాలులలో ఫాదర్ ఫెర్రర్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్చరల్ అండ్ స్పోర్ట్స్ డైరెక్టర్ జీవియర్ విచ్చేశారు. అంతకు ముందు కేక్‌కట్ చేశారు. 'స్పందించు సాయమందించు'లో భాగంగా మహిళలు హుండీలలో పోగు చేసిన నగదును ఈ సందర్భంగా ఆర్డీటీ ఖాతాలో జమచేశారు. కార్యక్ర మంలో నల్లమాడ ఏటీఎల్ నరసింగరావు, కోఆప్షన్ సభ్యుడు నిజాం, సీవోలు వేమయ్య, చంద్రశ్రీనివాస్, నాగరాజు, సీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

**ఫాదర్ విగ్రహ స్థాపనకు భూమి పూజ:**

మండల పరిధిలోని శేషయ్యగారి పల్లి, గౌరాపురం గ్రామాల యందు ఫాదర్ ఫెర్రర్ విగ్ర హాలను ఏర్పాటు చేసేందుకు కల్చరల్ అండ్ డైరెక్టర్ జేవీఆర్ భూమి పూజ నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల పెన్నిధి ఫెర్రర్ సేవలను స్మరించుకుంటూ ఆయ న విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు రమణానాయక్, మోహన్ నాయక్, సీడీసీ సభ్యులు తెలిపారు.

## చూచువారలకు చూడ ముచ్చటగా

# 'శ్రీరామకళ్యాణోత్సవం'



శ్రీమణికంఠ అనంతపురం

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్థానిక మొదటి రోడ్డులోని ప్రాచీన కాశీవిశ్వేశ్వర కోదండరా మాలయంలో ఆలయ ఈవో నాగేంద్రరావు ఆధ్వర్యంలో సాగిన కల్యానోత్సవ వేడుకలు తిలకించ డానికి విచ్చేసిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. జిల్లాకు విచ్చేసిన భద్రాది రాముని ముత్యాల తలంబ్రాలతో కమనీయంగా సాగిన శ్రీవారి కల్యాణోత్సవాన్ని జాయింట్ కలెక్టర్ లక్ష్మీకాంతం దంపతులు ప్రారంభించారు. జిల్లా జడ్జి వెంకటేశ్వరరావు దంపతులు ఆత్మీయ అతిథులుగా పాల్గొని సీతారాముల ఆశీసులందుకున్నారు. వేదమంత్రాల ఘోషలో మంగళవాయిద్యాల సుమధుర ధ్వనుల మధ్య శ్రీవారి కల్యాణాన్ని అభిజిత్ లగ్నంలో వేదపండితులు శాస్త్రోక్తంగా జరిపించారు. సంస్కృత పండితులు ఇంద్రగంటి ప్రసాదశర్మ కల్యాణానికి అనుగుణంగా చేసిన వ్యాఖ్యానం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ విజయ్‌కుమార్, ఇంటెల్ రామయ్య, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర సభ్యులు కాశీవిజయకుమార్, రామసుబ్రహ్మణ్యం, కిషోర్ ఆధ్యాత్మాక సంస్థల ప్రతినిధులు రఘువీర్‌కుమార్, నరసింహులు, సుబ్రహ్మణ్యం, సురేష్ పాల్గొన్నారు.

# ఖాద్రీ నరసింహుడి గోవుల సంరక్షణ ఎవరికీ పట్టాదా...?

## ఆలయ రికార్డుల్లో ఒక్క గోవు లేదంటున్న అధికారులు

***శ్రీమణికంఠ సహసంపాదకులు, కోడూరు శ్రీకాంత్***



ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి కోరికలు నెరవేరిన భక్తాదులు మొక్కుబడులు తీర్చే క్రమంలో గోవులను ఆలయానికి, స్వామివారికి సమర్పించిన గోవులకు భద్రత కరువు కావడంతో వ్యాధులతో, ప్రమాదాల బారినపడి మృతి చెందుతున్నాయి.

ప్రసిద్ధి చెందిన అనంతపురం జిల్లా కదిరి పట్టణంలోని ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి కర్ణాటక రాష్ట్రానికి చెందిన అధిక సంఖ్యలో భక్తాదులు విచ్చేసి గోవులను దానమిస్తే తమకు పుణ్యఫలం లభించడమేగాకుండా పూర్వీకులకు సర్గప్రాప్తి లభిస్తుందనే ప్రగాఢ విశ్వాసంతో ఎంతో మంది భక్తులు గోవులను ఆలయానికి దానం చేసినట్లుగా గతంలో నమోదుచేసినట్లుగా పేర్కొన్నారు. ఆలయానికి గోవులను (వస్తువులు, తదితర దానం (విరాళాలు) చేసినప్పుడు ఆలయ పాలక వర్గాలు భక్తులను (దాతలను) సాదారంగా ఆహ్వానిస్తారని వారి నుంచి గోవులను స్వీకరించి పట్టణం వీధులలో వదలడం మినహా ఆలయ వర్గాలు గోసంరక్షణ కోసం చేపట్టిన చర్యలు శూన్యమనే అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. చాలా యేండ్ల కాలం నుండి వస్తున్న ఈ సంప్రదాయం కారణంగా వందల సంఖ్యలో భక్తులు ఆలయానికి గోవులను దానం చేశారని, దానం చేసిన గోవుల సంరక్షణ కల్పించడంలో ఆలయ పాలక మండలి, ఉద్యోగ వర్గాలు వైఫల్యం చెందారనే విమర్శలు ఇటీవల ప్రమాదాలలో గోవులు మరణించిన తీరుపై భక్తుల నుండి ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రికార్డులలో ఒక్క ఆవులేదంటా...!! ఖాద్రీ నరసింహస్వామి దేవస్థానానికి భక్తులు సమర్పించిన గోవులు వ్యాధులు, ప్రమాదాలకు గురై మృతి చెందుతున్నాయి. ఖాద్రీనరసింహస్వామి రథోత్సవం రోజు నుండి నెల రోజుల్లోనే దాదాపుగా ఐదారు గోవులు మృత్యువాతపడ్డాయంటే మూగజీవాలు దీనస్థితిని అర్థం చేసుకోవచ్చు. భక్తులు స్వామి వారికి మొక్కుబడిగా సమర్పించిన గోవులు దాదాపుగా 450 పైగా ఉన్నాయి. లెక్కల ప్రకారం దేవాలయానికి ఒక్క ఆవు కూడా రికార్డులో నమోదుచేయలేదని ఆలయ పాలకవర్గాలు, అధికారులు అంటున్నారంటే విడ్డూరంగా ఉందని పలవురు విమర్శిస్తున్నారు. దేవస్థానానికి చెందిన గోవులను సంరక్షణ కోసం ఆలయానికి చెందిన భూమి కోనేరు సమీపంలో కేటాయించిన స్థలం వృధాగా ఉండడం గుర్తుచేస్తున్నారు. గోవులను తాము సంరక్షిస్తాంటూ పలు రాజకీయ పార్టీల నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆర్భాటపు ప్రకటనలు గుప్పిస్తుంటారు. ఇందుకోసం కొందరు మరో అడుగువేసి మెప్పుల కోసం దేవస్థానానికి కేటాయించిన స్థలాన్ని లీజుకు ఇవ్వాలంటూ ప్రతిపాదనలు చేయడం తప్ప ఆచరణలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇటు ఆలయ అధికారులు, అటు రాజకీయ పార్టీల నేతలు గోవుల సంరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని భక్తులు బహిరం గంగా పెదవి విరుస్తున్నారు. రాత్రింబవళ్ళు మూగ జీవాలు పట్టణంలోని ప్రధాన రహదారులపై సం చరిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నాయి. పట్ట ణంలోని ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థపదార్థాలు మేతమేస్తూ వ్యాధుల బారినపడి మరణిస్తున్నాయి. రోడ్లపై సంచరిస్తున్న నారసింహస్వామి గోవులు పలువురిని గాయపరచడం తరచూ ఎక్కడో ఒక చోట సంఘటనలో గాయాలపాలవుతున్నట్లు భక్తు లు ప్రజలు వాపోతున్నారు. రాత్రివేళ్ళలోనేగాక పట్టపగలు కొంత మంది స్వార్థపరులు గోవులను కళేభరాలకు తరలించి క్రయవిక్రయాలతో సొమ్ములు చేసుకుంటున్నట్లు బహిరంగ చర్చగా ఉంది. పట్టణంలోని సగం గోవులు వివిధ రకాల ప్రమాదాల్లో మృతి చెందుతున్నాయి. కొన్ని మూగ జీవాలను తరలించడానికి మున్సిపల్ అధికారులు, ఆలయ సిబ్బంది సరైన సమయానికి స్పందిచక పోవడంతో అలాగే రోజుల తరబడి ఉండిపోతున్నాయి. మే నెలలో కదిరి పట్టణ పోలీసు స్టేషన్ సమీపంలో అటవీశాఖ కార్యాలయం ముందు మృతి చెందిన గోవును గంటలు గడిచినా శాఖల వారిగా ఒకరిపై ఒకరు తమకు సంబంధంలేదని, రికార్డుల్లో లేవని నిర్లక్ష్యం చేయడంపై పాదచారులు విమర్శలు గుప్పించడంతో తరలించిన తీరు ఇట్టే అద్దంపడుతోంది. గోవుల ప్రమాదాలపై మే29న ఇన్‌ఛార్జ్ కదిరి డివిజన్ ఆర్‌డిఓ ఆనంద్‌ను వివరణ అడగగా గోవుల సంరక్షణకు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళాతానన్నారు.


# ఆగస్త్య ఇంగ్లీష్ మీడియం స్కూల్



## నర్సరీ నుండి 7వ తరగతి వరకు



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ

**సుబ్బరెడ్డి బిల్డింగ్ (పాత థియేటర్), మెయిన్ రోడ్, ఓ.డి.చెరువు, అనంతపురము జిల్లా**

మా పాఠశాలను ఆదరించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మిత్రులు మరియు శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాము.

వివరములకు సంప్రదించండి : సెల్: 9441576954, 9490806914

**ముఖ్యగమనిక : పాఠశాలను ఓ.డి.చెరువు మెయిన్ రోడ్డు, పాత థియేటర్ సుబ్బిరెడ్డి బిల్డింగ్‌లోకి మార్చబడినది.**





# కృతజ్ఞతాభివందనములు

జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నాపై నమ్మకంతో ప్రతిపాదించిన
రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్.రఘువీరారెడ్డి గారికి
డి.సి.సి. అధ్యక్షులు శ్రీ కోటా సత్యం గారికి, పుట్టపర్తి నియోజకవర్గం నాయకులు
నాగరాజరెడ్డి గారికి
కృతజ్ఞతాభివందనములు,
మరియు మండల కాంగ్రెస్ పర్టీ నాయకులు,
కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులకు, ప్రజలకు
స్వాతంత్ర్య దినోత్సవ మరియు రంజాన్ శుభాకాంక్షలు...



**మణిగే మనోహర్ నాయుడు**, మాజీ సర్పంచ్
ఇనగలూరు, ఓ.డి.చెరువు మండలం.
సెల్: 9652334943


**ప్రతి ఫలాన్ని ఆశించకుండా వీలైనంత మంచిని నలుగురికి చేయాలి.**

# దైవారాధనల దివ్యమాసం



రమజాను మాసం ఆత్మప్రక్షాళన మాసం. ఆధ్యాత్మికతను పునరంకితం చేసుకునే మాసం. వ్యక్తి జీవన విధానంలో చైతన్యాన్ని ప్రేరేపించే మాసం. క్రమశిక్షణను నేర్పి దైవానికి అంకితం చేసే మాసం. వయసుతో నిమిత్తం లేకుండా ఇంటిల్లిపాదే రేయింబవళ్ళు ఆరాధనలో తేలియాడుతుంటారు. విశ్వప్రభువు అల్లాహ్ మీద విశ్వాసం ద్విగుణీకృతమవుతుంది. పవిత్ర ఖుర్ఆన్ అవతరించిన మాసమిది. ధనికులు, స్థితిపరులు నిరుపేదలకు, అనాథలకు, అవసరార్థులకు, వికలాంగులకు దానధర్మాలు అందజేస్తారు. ఈ మాసం అద్యంతం అపారదైవానుగ్రహాలు వర్షిస్తాయి. పుణ్యకార్యాల పట్ల ఆకాంక్ష, పాపకార్యాల పట్ల వైముఖ్యం కలుగుతుంది. ధనవంతులు పేదల హక్కులను గుర్తించి, తత్ఫలితంగా జకాత్,ఫిత్రా వంటి దానాలు చేస్తారు. ఇలా వరాల వసంతాలతో విలసిల్లే విలువైన మాసం ఈ రమజాను మాసం...

**రమజాన్–శబ్దం :** రమజాన్ పదంలో 'రమజ' అనే శబ్దానికి ఆగడం, వేడి, ఉష్ణం అనే అర్థాలున్నాయి. ఉపవాసం వలన ఉపవాసి దోషాలు, తప్పిదాలు దహించుకుపోతాయి.

**రమజానుమాస ప్రాముఖ్యం :** విలువైన రమజాను మాస నెలవంకను దర్శించాలన్న కోర్కె మనలో ఉండాలి. రమజాను మాసంలో అత్యధిక ఆరాధనలు చేయడంలో ఉత్సాహం కనబర్చాలి. తరవీహ్ నమాజుల్లో దివ్యఖుర్ఆన్ పారాయణాన్ని శ్రవణానందంతో వినాలి. దివ్యఖుర్ఆన్‌ను పూర్తిగా పఠించేందుకు దాని వాక్యాలను అర్థం చేసుకొనేందుకు ప్రయత్నించాలి. జకాత్, ఫిత్రా సొమ్మును చెల్లించటంతో పాటు దానధర్మాలు ఇతోధికంగా చేయాలి. రమజాను మాసపు రాత్రులు మేల్కొని తరహ్‌వీహ్ నమాజులతో కాలం గడపాలి. రమజాను మాసంలో అధికంగా దుఆ (వేడుకోలు) చేయాలి. రమజాను చివరి దశకంలో ఎతికాఫ్ పాటించాలి. ఎతికాఫ్ అంటే రమజాను మాసపు చివరి పది దినాలలో మస్జిద్‌లలోనే కూర్చుని చేసే ఆరాధన. అదే తపోనిష్ఠ.

**ఉపవాసాలు (రోజాలు):** రమజాను మాసం గన్న ప్రతి ముస్లిం స్త్రీ, పురుషుడు అన్న భేదం లేకుండా, ధనవంతులు – దరిద్రులు అన్న వ్యత్యాసం లేకుండా, అరబ్బులు – అరబ్బేతరులు అనే బేధభావం లేకుండా ప్రాజ్ఞ వయస్సు వచ్చినవారూ, మతి స్థిమితం ఉన్నవారందరూ, ఆరోగ్యవంతులయిన వారందరూ విధిగా పూర్తి రమజాను మాసపు ఉపవాసాలు పాటించాలన్నది సర్వోన్నత ప్రభువైన అల్లాహ్ ఆదేశం. ఉపవాసం అంటే, దేవుని మీద విశ్వాసంతో, ఆయన ప్రసన్నత కోసం, పుణ్యఫలాపేక్షతో ఉషోదయం నుండి సూర్యాస్తమ యం వరకు అన్నపానీయాలకు, అసభ్య ప్రవర్తనలకు, అసత్య, అశ్లీ సంభాషణలకు, భార్యాభర్తలయితే లైంగిక వాంఛలకు దూరంగా ఉండటం. అల్లాహ్ పట్ల ఈమాన్ (విశ్వాసం) గల వ్యక్తులకే ఉపవసాలు విధిగా చేయబడ్డాయి. 'మీరు గ్రహించగలిగితే ఉపవాసం ఉండటమే శ్రేయస్కరం' అన్న అల్లాహ్ మాటననుసరించి ఎట్టి పరిస్థితిలోనూ ఉపవాసాన్ని వదలకూడదు. రమజాను ఉపవాసాలు ఉండి, దాని పూర్తి మర్యాదల్ని పాటించడమంటే అల్లాహ్ పట్ల మన విశ్వాసాన్ని రుజువు చేసుకోవడమే. విధేయత లేని విశ్వాసం ఎందుకూ కొరగనిది. ఎందుకంటే విశ్వాసం ఉంటేనే నోటితో ప్రకటించడం, మనసుతో అంగీకరించడం, అవయవాలతో ఆచరణ ఛాయను ఇవ్వడం, రమజాను మాసంలో బలమైన ఏ కారణమూ లేకుండా ఉపవాసాలు పాటించని వారు అల్లాహ్‌కు భయపడాలి. ఇస్లాం మూలాధారాల్లోని ఓ మూలాధారాన్ని తెలిసి కుప్పకుల్చుతున్నారన్న విషయాన్ని గ్రహించాలి. ఇటువంటి వారికోసం.. భయంకరమైన శిక్ష ఉందని మహాప్రవక్త ముహమ్మద్ (స.) వారు వారించారు. 'నన్ను దైవదూత జిబ్రయిల్ అలైహిస్సలాం మేరాజ్‌కు తీసుకళ్లిన రాత్రి నేను యమ యాతనల్ని అనుభిస్తున్న అనేక మందిని చూశాను. వారిలో కొందరిని తలకిందులుగా వేలాడదీసి ఉన్నారు. వారి దవడలు చీల్చబడి ఉన్నాయి. నోటి నుండి రక్తం ప్రవహిస్తోంది. వీరు ఎవరు ? అని నేను ఆరా తీయగా ' వీరు రమజాను మాసాన్ని పొంది కూడా అల్లాహ్ ఆజ్ఞను ఉల్లంఘిస్తూ, పగలు తింటూ తాగుతూ ఉండేవారు' అని సమాధానం లభించింది.

ఇస్లాం సౌధానికుండే అయిదు మూలస్థం భాల్లో రమజాను ఉపవాస వ్రతాలు ఒకటి. కనుక ఈ ఉపవాసాలను విస్మరించడం అంటే మొత్తం ఇస్లాంనే విస్మరించినట్ల వుతుంది. ఉపవాసవ్రతాలు పాటిస్తున్నపుడు వాటి బాహ్య నియమాలతో పాటు, అంటర్ నియమాలను కూడా పాటించడం ఉపవాసి విధి, ఉదా హరణకు అబద్ధమాడటం, చాడీలు చెప్పటం, దూషించడం, పరోక్షంగా నిందించడం, దురుసుగా మాట్లాడటం, అశ్లీలపు మాటలు పలకడం, జగడానికి దిగడం మొదలైన చేష్టలన్నింటికి దూరంగా ఉండాలి.

**'సహారీ' – ఉపవాస ప్రారంభం :** ఉపవాస వ్రతం ప్రారంభించే ముందు దైవాదేశం రీత్యా ఉషోదయానికి పూర్వం పుచ్చుకునేది 'సహరి'. అంటే ఉపవాసం పాటించే ఉద్దేశంతో తెల్లవారుజామున భోజనం చేయడంఅని దాని అర్థం. సహరీ వేళ మించి పోదందని అసలేమి తినకుండా రోజా పాటించడం మంచిదికాదు. సహరీ తినకుండా ఉపవాసం ఉండడంవల్ల మధ్యాహ్నానికల్లా మనిషి నీరసించిపోతాడు. సూర్యాస్తమయం వరకు ఆసక్తి, ఉత్సాహాలతో ఉపవాసం పాటించలేడు.

సహరీ (భోజనం చేయండి) సహరీ చేయడంలో శుభం ఉంది' అన్నారు మహాప్రవక్త ముహమ్మద్ (స.)

సహరీ పగలంతా దైవాజ్ఞపాలనను గడిపేందుకు ఎంతగానో ఉపకరిస్తుంది. శరీరాన్ని బలహీన పడనివ్వదు. ముప్పూటలా తినమరగిని శరీరం ఒక్కపూట దొరక్కపోయినా తల్లడిల్లిపోతుంది. డీలాపడిపోతుంది. దైవదేశాల పాలన తృప్తికంగా జరగదు. అందుకే సహరీ, ఉపవాసవ్రతం పాటించడమంటే దైనందిన కార్యక్రమాలను విరమించుకుని అల్లాహ్, అల్లాహ్ అనుకుంటూ మూలన కూర్చోవాలన్న ఉద్దేశం కాదు. ఉపవాసవ్రతంలో దైవాజ్ఞ పాలనకే ప్రాధాన్యం, రోజువారీ పనులకు దాసుడు దూరమవడం, ఉపవాసవ్రంతంలో గల అసలు ఉద్దేశానికి విఘాతం. అందుకే సహరీ తప్పక భుజించాలన్నది మహాప్రవక్త ఉద్బోధ. అప్పుడే దైనందిన కార్యక్రమాలు సజావుగా సాగుతాయి.

**ఇఫ్తార్ – ఉపవాస విరమణ :** సూర్యాస్తమయం అయిన వెంటనే దైవాదేశాన్ని అనుసరించి చేసే ఉపవాస విరమణనే 'ఇఫ్తార్' అంటారు. ఇఫ్తార్‌లోనూ దైవాజ్ఞ బద్ధత దర్శనమిస్తుంది. పగలంతా తన దినసరి కార్యక్రమాలలో తలమునకలు అయి ఉండే దాసుడు అనుక్షణం దైవాదేశాల ఉల్లంఘన జరక్కుండా జాగ్రత్తపడుతూ గడుపుతాడు. తన ఉదరవాంఛల్ని, తన మనోకాంక్షల్ని అదుపులో ఉంచుకుంటాడు. కాని తిరిగి దైవాదేశమయి అనుమతి లభించగానే వ్రత విరమణలో కూడా అగ్రగామిగానే ఉంటాడు. ఉపవాసం పాటించే మనిషికి రెండు సంతోషకరమైన విషయాలు ఉన్నాయి. ఒకటి ఉపవాస విరమణ సమయంలో, రెండు తన ప్రభువును సందర్శించే సమయంలో, ఉపవాసం పాటించే మనిషి నోటికంపు దేవునికి కస్తూరీ సువాసన కన్నా ఎంతో ప్రియమయినది'.

**ఆర్థిక ఆరాధన జకాత్ :** ఇస్లామీయ సౌధానికి ఉండే అయిదు మూల స్థంభాలలో విశ్వాస ప్రకటనం, నమాజు తరువాత 'జకాత్' మూడవ స్తంభంగా ఆరాధనా విధుల్లో రెండవ మూలస్థం భంగా పరిగణించబడింది. ఖుర్ఆన్‌లో కనీసం 32 చోట్ల నమాజుతో పాటు జకాత్ ప్రస్తావన వచ్చింది. దీన్ని బట్టి జకాత్‌కు ఎంతటి ప్రాధాన్యత ఉందో తెలుస్తుంది. ఖుర్ఆన్‌లో అనేక చోట్ల నమాజ్, జకాత్‌ల గురించే ఎక్కువగా ప్రస్తావించడం గమనిస్తే, మొత్తం దైవరాధనల్లో వీటి విశిష్టత ఏపాటిదో గ్రహించగలం.

ఇస్లాం మానవులపై ముఖ్యంగా రెండు రకాల బాధ్యతలను మోపుతోంది. 1. దేవుని హక్కులు 2. దాసుల హక్కులు. నమాజ్ మనిషిని దేవుని హక్కులు నెరవేర్చేందుకు సమాయాత్తపరుస్తుంది. జకాత్ దాసుల హక్కులు నెరవేర్చడం బాధ్యతాభావాన్ని జనింపజేస్తుంది. కనుకనే జకాత్ చెల్లించని వారిని ఖుర్ఆన్ తీవ్రంగా మందిస్తుంది.

దేవుడు మానవునికి ఈ లోకంలో అనేక రకాల సంపదలు ప్రసాదించాడు. అందుకతడు అల్లాహ్‌కు కృతజ్ఞుడయి ఉండడంతో పాటు ఆ సంపదలో కొంత భాగం నిరుపేదలకు కూడా అందజేయాలి. స్థోమత కలిగినవారు తమ ధనిక వస్తుసంపదల నుండి ప్రతి సంవత్సరం రెండున్నర శాతం చొప్పున తీసి, ఖుర్ఆన్‌లో పేర్కొనబడిన 8 రకాల ప్రజలకు ఇవ్వాలి. దీన్ని జకాత్ అంటారు. అంతేకాకుండా వారు ధాన్యం, అపరాలు, పండ్లు, కూరగాయలు తదితర భూ ఉత్పత్తుల నుండి కూడా జకాత్ తీయవలసి ఉంటుంది. దాన్ని 'ఉష్ర్' అంటారు. ఏడాదికి ఒకసారి మాత్రమేగాక, సంవత్సరానికి ఎన్నిసార్లు పండితే అన్ని సార్లు తీయాల్సి ఉంటుంది. జకాత్ వ్యవస్థ వాస్తవానికి సమాజంలో ప్రజలకు ఆర్థిక న్యాయాన్ని చేకూర్చే అపురూప సాధనం. ఇది ప్రజల హృదయాల నుండి స్వార్థం, సంకుచితత్వం, పిసినారితనం, పేరాస, అసూయ, ద్వేషం, కాఠిన్యం, దోపిడి లాంటి వినాశకర భావాలను తీసేసి వాటి స్థానంలో ప్రేమ, పరోపకారం, త్యాగం, సానుభూతి,శ్రేయోకామన, సహకారం, స్నేహశీలత, చిత్తశుద్ధి, ఔదార్యం వంటి సద్భావాలను పెంపొందిస్తుంది. ఇదొక ఆర్థిక సంబంధమైన దైవరాధన.

**ఏతికాఫ్ (తపోనిష్ఠ) :** సర్వసుఖాలతో శోభిల్లే రమజాను మాసంలో ఉపవాసవ్రతం, తరావీహ్ నమాజ్, ఫిత్రాదానం తర్వాత 'ఏతికాఫ్'కు ఎంతో ప్రాముఖ్యం ఉంది. దీనర్థం తనను తాను ఆపి ఉంచడం లేక ఏదైనా విషయంపై స్థిరంగా ఉండటం, షరీఅత్ పరిభాషలో మనిషి ఓ ప్రత్యేకరీతిలో ఓ నిర్ణీతకాలం మస్జిద్‌లో ఉండిపోవడం లేక తనను తాను ఆపి ఉంచడాన్ని 'ఏతికాఫ్' అంటారు. ఏతికాఫ్ ఒక సామూహిక విధి. అంటే ఒక వాడలో, లేక ఒక మస్జిద్ పరిధిలో ఏ ఒక్కరు ఏతికాఫ్ పాటించినా అందరి బాధ్యత నెరవేరుతుంది. ప్రతి సంవత్సరం రమజాన్ నెల చివరి పదిరోజులు ఏతికాఫ్ పాటించడం ప్రవక్త సంప్రదాయం. రమజాన్ నెలలో దైవప్రవక్త పరిస్థితే మారిపోయేది. ప్రత్యేకంగా రమజాన్ నెల చివరి పదిరోజులు ఆయన రాత్రిళ్ళు ఇతోధికంగా జాగారణ చేసి 'దైవరాధనలో గడిపేవారు'. లైలతుల్ ఖద్రని పొంది, దాన్ని సద్వినియోగం చేసుకోవడానికి మంచి సాధనం 'ఏతికాఫ్'. రమజాన్ చివరి దశకంలో తొమ్మిది పది రోజుల పాటు ప్రపంచ వ్యవహారాలన్నీ పక్కనపెట్టి కేవ లం దైవరాధన, దైవ సంస్మరణ సంకల్పంతో మస్జిద్‌లో ఉండి పోవడాన్నే 'ఏతికాఫ్' అంటారు. ఏతికాఫ్ కోసం మస్జిద్‌లో ఓ మూల కొంత స్థలాన్ని కేటాయించుకో వాలి. అక్కడ ఒక పరదా కట్టుకొని డేరాలా తయారు చేసుకోవాలి. అందులో రమజాన్ నెల 21వ తేది నుంచి పది రోజులపాటు ఉండాలి. అక్కడే తినడం, తాగడం, పడుకోవడం చేయాలి. పెద్ద అవసరమేదీ లేకుండానే బయటికి పోకూడదు. ఫర్జ్ నమాజ్ మాత్రం డేరా నుంచి బయటకువచ్చి జమాత్‌లతోనే చేయాలి. విశ్వప్రభువు ఏ విశ్వాసికీ ఇవ్వనటువంటి ఓ ప్రత్యేక వరాన్ని ఏతికాఫ్ చేసే వ్యక్తికి ఇస్తున్నారు. అతని విషయంలో దైవప్రవక్త (స.) ఏమన్నారో చూడండి. 'ఏతికాఫ్' సే వ్యక్తి ఏతికాఫ్ దినాల్లో చెడులకు దూరంగా ఉంటాడు. అందువల్ల అతను ఇతర దినాల్లో చేసే సత్కార్యాలన్నింటికీ రాయబడే పుణ్యాలన్నీ ఇపుడు ('ఏతికాఫ్‌లో ఉన్నపుడు) కూడా అతనికి రాయబడతాయి. (ఇబ్నెమాజ)

**ఫిత్రాదానం :**

సమాజంలో కడుపునిండా తిండికి, ఒంటి నిండా బట్టకు సైతం నోచుకోని నిర్భాగ్యజీవులు ఎందరో ఉన్నారు. పండుగ సందర్భంలో ఇలాంటి పేదలకు సహాయంచేయడం కన్నా విశ్వాసికి గొప్ప సంతోషం మరొకటి ఏముంటుంది. దివ్యఖుర్ఆన్ అవతరించిన రమజాన్ మాసంలో పేదలకు అందజేసే ఈ సహాయాన్నే 'ఫిత్రాదానం' అంటారు. ఈ ఫిత్రా పాపనాశిని, మనిషి తన దౌర్భల్యంతో చేసే పొరపాట్లు, బలహీనతలు హరించబడటానికే ఇస్లాం ధర్మశాస్త్రం ముస్లింలకు ఫిత్రా చెల్లింపును వాజిబ్ (విధిగా) చేసింది. నిరాధారులు, వికలాంగులు, వితంతువులు మొదలైనవారు ఫిత్రాదానాన్ని స్వీకరించుటకు అర్హులు. ఈ ఫిత్రాదానం ఈద్‌నమాజ్‌కు ముందే పేదలకు ఇవ్వాలి. అల్లాహ్ మనందరికి రమజానుమాసపు సువర్ణ ఘడియల్ని సద్వినియోగపరచుకునే సద్బుద్ధిని అనుగ్రహించుగాక! ఆమీన్!



కృతజ్ఞతాభివందనములు

నిస్వార్థసేవాతత్పరులు మాతృమూర్తి
'కందికుంట నారాయణమ్మ' పేరుతో
నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ
పట్టణ కార్యదర్శిగా నా ఎన్నికకు సహకరించిన
కదిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాజీ శాసనసభ్యులు
కందికుంట వెంకటప్రసాద్ గారికి





టిడిపి నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులకు,
అధికారులకు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ మరియు రంజాన్
శుభాకాంక్షలు...

సాలంకి హనుమంతరావు
టి.డి.పి.పట్టణ కార్యదర్శి, వార్డు కౌన్సిలర్, కదిరి.



మండల కన్వీనర్‌గా ఎన్నికైన
శ్రీ లక్కినేని రామానాయుడు గారికి శుభాకాంక్షలు తెలుపుతూ...



టిడిపి పార్టీకి మర్చి సేవలు అందించి,
నాయకులు, కార్యకర్తల ప్రజల సమస్యల
పరిష్కారానికి కృషి చేసి
అందరి మన్ననలు పొంది భవిష్యత్తులో
అంచెలంచెలుగా ఎదగాలని కోరుకుంటూ
మండల కన్వీనర్ ఎంపికకు కృషిచేసిన
మండల నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, మండల ప్రజానీకానికి
స్వాతంత్ర్య దినోత్సవ మరియు రంజాన్ శుభాకాంక్షలు..



సిద్దా రాజమ్మ
ఇనగలూరు, ఓ.డి.సి.మం॥



సిద్దాచలపతినాయుడు
టిడిపి సీనియర్ లీడర్ Cell: 9490445511

ఇతరులను విమర్శించడంకన్నా మనశక్తి సామర్థ్యాలను పెంపుచేసుకోవడానికి సమయం ఉపయోగించాలి.

# నేతాజీ సుభాష్‌చంద్రబోస్



బ్రిటీషు పాలన యొక్క మూలాధారాలు భారతీయ సైనికులూ, నౌకాదళాలు. ఈ రెండు అంగాలను దేశభక్తితో ప్రేరేపించి. ' ఇక భారత భూభాగము మీద మనలేము' అని బ్రిటీషువారిని వణికించింది. మన 'నేతాజీ సుభాష్ చంద్రబోస్'. నిజానికి ఈనాడు స్వాతంత్ర్యము తెచ్చింది ఎవరని అడిగితే ప్రతి భారతీయుని నోటా. 'నేతాజీ' అని టక్కున సమాధానం రావాలి.

క్లైమెంట్ అట్లీ ఇంగ్లండు యొక్క ప్రధానమంత్రి (1945–1951) స్వాతంత్ర్యము వచ్చాక మన దేశానికి వచ్చినపుడు శ్రీ బిపి చక్రవర్తి, (బెంగాలు గవర్నరు) గారు అతిథిగా ఉన్నారు. చక్రవర్తిగారు అట్లీ గారిని భారతదేశానికి స్వాతంత్ర్యము ఇవ్వడానికి నిజమైన కారణాలను తెలుపగలరని అట్లీని కోరారు. అట్లీగారు తెలిపిన కారణాలన్నిటిలో ముఖ్యమైనదిగా చెప్పబడినది 'నేతాజీ సుభాష్ చంద్రబోస్ కార్యకలాపాల ఆధారాలయిన సైనికులు ఆజాద్ హింద్ ఫౌజ్‌లో చేరి మా మీద యుద్ధం చేయసాగారో, ఆనాడే భారతదేశాన్ని ఇక పాలించలేమనే నిర్ణయానికి వచ్చాము' అన్నారు. ఎప్పుడైతే మా పాలనకు నేతాజీ కేవలం తన నాయకత్వ పటిమతోనే 50000 సైనికులు గల ఆజాద్ హింద్ ఫౌజ్‌ను ముందుకు నడిపించారు. మన దేశముపై అపరిమితమైన భక్తి ప్రేమ, ఎటువంటి త్యాగానికైనా సరే వెనుకాడని దీక్ష మాత్రమే నేతాజీ ఆస్తులు. 'భారత స్వాతంత్ర్య సాధనకై మనతో కలవని వారంతా మన శత్రువులే... నేను భారత మాతను దాస్యశృంఖలాల నుండి విడిపించి తీరతాను... ఎటువంటి పద్ధతిలోనైనా, ఎంతటి మూల్యమైనా సరే చెల్లించడానికి మనమంతా వెనుకాడకూడదు' ఇలాంటి ఉత్తేజకరమైన భాషణలతో ఆజాద్‌హింద్ ఫౌజ్‌ను కర్తవ్యం వైపు నడిపించారు.

1857 సంవత్సరంలో సిపాయి తిరుగుబాటు తరువాత బ్రిటీషు సామ్రాజ్యాన్ని గడగడలాడించింది నేతాజీ ఆజాద్‌హింద్ ఫౌజ్ మాత్రమే. గాంధీజీ అహింస ద్వారానే స్వాతంత్ర్యము వస్తుందని నమ్మిన వ్యక్తి. 'బ్రిటీషు చరిత్రలో అహింస ద్వారా ఏ దేశానికి స్వాతంత్ర్యము ఇంత వరకూ లభించలేదు. కాబట్టి యుద్ధము అనివార్యమని నేతాజీ ధృఢవిశ్వాసము. ఇంతటి బేధాభిప్రాయాలు వున్నా, గాంధీజీని అపరిమితంగా గౌరవించారు నేతాజీ. 'జాతిపిత' అని గాంధీజీని సంబోధించిన మొదటి వ్యక్తి సుభాష్ చంద్రబోస్!

విరుద్ధమైన మార్గాలు ఎన్నుకున్నా సరే గాంధీజీ కూడా బోస్ గారి 'దేశభక్తిని ఎంతగానో మెచ్చుకునేవారు. సహాయ నిరాకరణ, సివిల్‌వార్,ఈ రెంటితోనే స్వాతంత్ర్యము సంభవమని నేతాజీ గట్టి నమ్మకము. అదే నిరుపించబడింది కూడా. శత్రువు యొక్క శత్రువు మిత్రుడు. ఈ సిద్ధాంతాన్ని నమ్మిన నేతాజీ మొదటి ప్రపంచ యుద్ధాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి, జర్మనీ, జపాన్, సింగపూర్ దేశాలతో (జునిరిరీ బీళితిదీ శిజీరిలిరీ) కలిసి పనిచేసారు. యుద్ధ సమయంలో అతని రేడియో భాషణలు బ్రిటీష్ పాలకులను హడలెత్తించేవి.

అడాల్ఫ్ హిట్లర్‌తో స్నేహంగా వుంటూనే యూదులపట్ల అతని ప్రవర్తనను విమర్శించగలగడం అతని ధైర్యానికి, నిష్పాక్షికతకు తార్కాణము. రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, గురు అరవిందుల వంటి శ్రేణికి చెందినవాడు నేతాజీ. అహరహము భారత స్వాతంత్ర్యానికై శ్రమించి, పోరాడి గెలిచిన ధీశాలి. 1932లో గాంధీగారు వ్యతిరేకించినా, పట్టాభిసీతారామయ్య గారిని, ఓడించి కాంగ్రెసు కార్యకర్తల అభిమానాన్ని చూరగొన్న ధీశాలి సుభాష్ చంద్రబోస్, మన 'ఎమినెంట్' హిస్టారియన్‌లు ఎంతగా వక్రీకరించినా సరే, తిరుగులేని నేత నేతాజీ. ఈ సత్యాన్ని మన యువత గ్రహించి, వారి ధైర్య సాహసాలను కార్యదక్షతను, కర్తవ్య పరాయణతను ఆయన్నుంచి గ్రహించి ఆచరించిన నాడే మన దేశానికి నిజమైన స్వాతంత్ర్యము వస్తుంది. దేశభక్తులు, సెక్యూలరిస్టులు, తేడా లేకుండా వాడే నినాదము 'జైహింద్'. అది మన నేతాజీ ఇచ్చినదే !

# కార్టూన్ షో @ విజ్ఞానం

మంచి వినోదం... గంటల తరబడి టీవీలను అతుక్కుపోయి ఉంచే కార్యక్రమాలు... ఇవీ చిన్నారుల కోసం కార్యక్రమాలను ప్రసారం చేసే ఛానెల్స్ తీరు. అయితే ఇటీవల కాలంలో ఆ ఛానెల్స్ తీరులో మార్పు వచ్చింది. వినోదంతో పాటు విజ్ఞానాత్మక కార్యక్రమాలను కూడా ప్రసారం చేస్తున్నాయి.

కార్టూన్ నెట్‌వర్క్ ... పోగో... ఖుషీ.. ఛానెల్ ఏదైనా వాటి ముఖ్య ఉద్దేశం మాత్రం చిన్నారులను నవ్వించడమే. వారికి బోర్ కొట్టకుండా మంచి మంచి వినోదాత్మక కార్యక్రమాలను ప్రసారం చేస్తుంటాయి. చిన్నారుల కోసం ప్రసారమయ్యే టామ్ అండ్ జెర్రీ, ఛోటా భీమ్, ది పవర్‌పఫ్ గర్ల్స్, బెన్ 10, అడ్వెంచర్ టైమ్, డోర్‌మెన్ వంటి ఎన్నో నవ్వించే కార్యక్రమాలు కొన్ని సంవత్సరాల నుంచి ప్రసారమవుతున్నాయి. ఆదివారం వస్తే చాలు చిన్నారులు ఈ టీవీలో వచ్చే ప్రోగ్రాములకు అతుక్కుపోతారు. తిండి, నిద్ర ఏమీ అక్కర్లేదే. ఆకలి కూడా తెలియదు. ఒక్కోసారి టీవీ చూస్తూ అన్నం కూడా తినమని మారాం చేస్తుంటారు. ఈ అన్నంత తింటేనా టామ్ అండ్ జెర్రీ చూడనిస్తాను. లేందంటే ఆపేస్తానని చిన్నారులను బెదిరించే తల్లులు ఎంతో మంది ఉన్నారు. చిన్నారులతో పాటు పెద్ద వారికి కూడా ఈ షోలంటే ఇష్టమే. అందుకే పిల్లలతో పాటు వాళ్లూ చూస్తూంటారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిన్నారులపై విపరీతమైన ప్రభావాన్ని చూపిస్తున్న ఈ చిన్నారుల ఛానెల్స్ ఇటీవల తమ పంథాన్ని మార్చుకున్నాయి. చిన్నారులకు తమ కార్యక్రమాల ద్వారా వినోదం పాటు విజ్ఞానాన్ని మంచి అలవాట్లను నేర్పాలని భావిస్తున్నాయి. అందుకు తగ్గట్లుగా పలు కొత్త కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేస్తున్నాయి.

కార్టూన్ నెట్‌వర్క్ : ఎగ్జామ్స్, మ్యాథ్స్, హోంవర్క్, పొద్దున పూట పళ్లు తోముకోవడం, పోద్దునే నిద్ర లేవటం ఇవన్నీ చిన్నారుల పాలిట విలన్‌లు, ఒక్కసారి ఎగ్జామ్స్ రాయకపోతే ఏమవుతుంది ? ఒక్క పూట హోం వర్క్ మానేస్తే, పళ్లు తోముకోకపోతే, రోజూ పొద్దున్నే లేవాలా ? అంటూ ప్రతి రోజూ మారాం చేస్తారు. అందుకే చిన్నారులకు ఎంతగానో ప్రభావితం చేస్తున్న వారికి నిచ్చిన కార్టూన్ షో ద్వారా ఈ విలన్నలను హీరోలుగా మార్చి వారికి పరిచయం చేయాలని భావిస్తోంది కార్టూన్ నెట్‌వర్క్ సంస్థ. అందుకోసం క్రిస్ కా మాజిక్ మంత్రా అనే కొత్త కార్యక్రమాన్ని ప్రసారం చేస్తోంది. చిన్నారులకు ఎదురవుతున్న డైలీ ప్రాబ్లమ్స్‌ని వినోదాత్మకంగా మార్చి సున్నితంగా వారికి మంచి అలవాట్లను క్రిస్ కా మాజిక్ మంత్రా కార్యక్రమం ద్వారా నేర్పుతారు.

Editor, Printed & Owned by : Pacharla Anjaneyulu Naidu, Harithasri Jayamanikanta Printers, D.No.1-54 Thummalakuntlapalli (Vi.&Po), O.D.Cheruvu Mandal, Anantapuramu Dist. A.P., Anantapur Dist. - 515 561, A.P., Editor : Pacharla Anjaneyulu Naidu , Cell: 9908342433, 9885578756
email: sreemanikanta.haritha@gmail.com